నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

ఆదివారం సెప్టెంబర్ 29, 2024

వృద్ధురాలి మెడలో నుంచి
3తులాల బంగారు గొలుసు అపహరణ

నవతెలంగాణ-గీసుగొండ

కూలి పనులకు వెళ్లి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్లిన ఘటన మండలంలోని ఎలుకుర్తిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన నాయికోటి లక్ష్మి, బొల్లు లచ్చమ్మ, ముత్యాల రాజమ్మ ముగ్గురు కూలీ పని చేసుకొని జీవితాన్ని కొనసాగిస్తున్నారు. రోజు వారీగా కూలీ పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో అలసిపోయి ద్విచక్ర వాహనాన్ని లిఫ్ట్ అడగగా ఆవాహన చోదకుడు లక్ష్మి మెడలోని గొలుసును గమనించి ముందుగా లచ్చమ్మ రాజమ్మను గ్రామంలో దించి వచ్చాడు. ఒంటరిగా వున్న లక్ష్మి మెడలోని 3తులాల బంగారు గొలుసు లాక్కొని పరారు అయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి పరారైన దొంగ కోసం గాలింపులు మొదలు పెట్టారు.



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాంసం

నవతెలంగాణ-నర్సంపేట

ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలోని నర్సంపేట-4వ అంగన్వాడీ కేంద్రంలో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి ఆధ్వర్యంలో శనివారం పోషణ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు సీడీపీవో మధురిమ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో 14వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో అన్ని కార్యక్రమాలు ఆదర్శవంతంగా చేపడుతున్నారని, కలెక్టర్ మంజూరు చేసిన అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణం మంజూరు కోసం పాటు పడుతామన్నారు. సీడీపీవో మధురిమ, ఏసీడీపీవో హేమలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పోషణ లోపం నుంచి విముక్తి చేయడం, రక్తహీనతను తగ్గించడం, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం లక్ష్యంగా ఐసీడీఎస్ కార్యక్రమాలు చేపడతుందని తెలిపారు. ఐసీడీఎస్‌లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణులు, బాలింతలకు సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వారోత్సవాల సందర్భంగా 37మందిని శాలువాలతో సన్మానించారు. సీనియర్ సిటిజన్ వారోత్సవాల సందర్భంగా పీహెచ్‌ఆర్ పిల్లల తల్లి బొల్లు శ్రావణి బాలామతంతో తయారుచేసిన కేక్‌ను సీనియర్ సిటిజన్ కట్ చేశారు. ఐఎంఏ మహిళా అధ్యక్షురాలు, డాక్టర్ పీ.భారతి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్‌లు మాసోత్సవాలలో సన్మానగ్రహీతలు 37మంది సీనియర్ మహిళలకు క్యాంపు చేపట్టి పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు మూడు నెలల పాటు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమ, ఝాన్సీరాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మార్త, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు నాయిని సునీత, మాజీ కౌన్సిలర్ వాసం కరుణ, సీనియర్ సిటిజన్ మండల కాంతమ్మ, ఇమ్మడి మంజుల హాజరు కాగా 36 మంది మహిళలు వివిధ పోషకాలతో కూడిన వంటకాలు తయారు చేసి ప్రదర్శించారు. సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలకు గేమ్స్ నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ తక్కళ్లపల్లి ఉమ, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు అడ్డగట్ల భాగ్య, వార్డ్ స్పెషల్ ఆఫీసర్ లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



జోనల్‌స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని కట్రియాల జెడ్పీఎస్ఎస్‌లో జిల్లాస్థాయి క్రీడా పోటీలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి.ఈ క్రీడల్లో అండర్ 14-17 సంవత్సరాల కేటగిరి వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వర్ధన్నపేట ఎం. శ్రీధర్,ఎస్ జిఎఫ్ఐ వర్ధన్నపేట జోనల్ కార్యదర్శి జి సోమన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి వరంగల్ జిల్లా డిసిఇబి సెక్రెటరీ జి కష్ణమూర్తి, వరంగల్ జిల్లా పీఈటి అసోసియేషన్ అధ్యక్షుడు జి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జే రఘువీర్, కోశాధికారి ఎం వెంకటేశం,కట్రాల గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రదానం చేశారు.



ఇద్దరి విద్యార్థులకు.. ఇద్దరు ఉపాధ్యాయులు !

నవతెలంగాణ-రాయపర్తి

ఇద్దరు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మండలంలోని తెట్టె కుంట తండా గ్రామపంచాయతీలోని ప్రైమరీ పాఠశాలలో ఇస్లావత్ మధుప్రియ బానోతు సిద్ధు, తేజస్విని విద్యను అభ్యర్థిస్తున్నట్లు రిజిస్టర్‌లో ఉన్నప్పటికీ ప్రతిరోజు మాత్రం మధు ప్రియ, సిద్ధు మాత్రమే పాఠశాలకు వస్తున్నారు. వీరిద్దరికీ ఏ సురేష్, వీరలింగం అనే ఇద్దరు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నార. గత సంవత్సరం ఈ పాఠశాలలో 13మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులు ఉండగా వీరికి ఇద్దరి ఉపాధ్యాయులను కేటాయించడం శోచనీయం స్థానికులు అంటున్నారు. ఈ విషయంపై ఎంఈఓ రంగయ్యను చరవాణిలో వివరణ కోరడానికి ప్రయత్నం చేయగా స్పందించలేదు.



లోక్ అదాలత్ లో 515 కేసు పరిష్కారం..
పలు కేసుల్లో రాజీ.. జరిమానా

నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ లోక్ అదాలత్‌లో 515 కేసుల్లో పలు కేసులు రాజీపడగా, బ్యాంకుల రుణం కేసులు పరిష్కారం అయ్యాయి. శనివారం కోర్టు ఆవరణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శిరీష ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎం ఐపీసీ కేసులో 44 , ఎక్సైజ్ కేసులో 76 కేసులు పరిష్కారం కాగా 3 సివిల్ కేసులో రూ.38 లక్షల 80 వేలు జరిమానా విధించారు. ఏడీఎం కోర్టు పరిధిలో 31 ఐపీసీ కేసులు, 1 సివిల్ కేసులు , సెకండ్ క్లాస్ కోర్టు లో 31 కేసులు పరిష్కారం కాగా ఎస్టీసీ కేసులో 343 కేసులలో రూ.48లక్షల 42వేల 10 జరిమానా విధించారు. 17 పీఎల్సీ ఎస్బీఐ 17 రుణ బకాయి కేసుల్లో రూ. 13లక్షల 90 వేలు చెల్లింపులతో పరిష్కారం చేసినట్లు జడ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి, న్యాయవాదులు సునిత, కొమ్ము రమేష్ యాదవ్, మోటూరి రవి, సిలువేరు కిరణ్ కుమార్, సీఐ రాంమూర్తి తదితర ఎస్ఐలు, న్యాయవాదులు పాల్గొన్నారు.



డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన నూతన కమిటీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి కాశిబుగ్గ సర్కిల్ ఆఫీస్ డిప్యూటీ కమిషనర్ క్రిష్ణరెడ్డిని మున్సిపల్ నూతన జేఏసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ జేఏసీ బొట్ల రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ నూతన జేఏసీ ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్ కుమార్, కోశాధికారి కట్కూరి సర్దన్ రాజు, కార్యదర్శి బానోతు బాలు నాయక్, ముఖ్య సలహాదారులు ఏల్పుల ధర్మరాజు, వర్కిం గ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్, కాశిబుగ్గ సర్కిల్ ఆఫీస్ సూపరిండెంట్ మహమ్మద్ అభిబ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, గిరిబాబు, ఏలియా, సత్యం పాల్గొన్నారు.



నెక్కొండ విద్యుత్ శాఖ ఏడీఈగా శ్రీధర్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ విద్యుత్ శాఖ ఏడీఈగా వి.శ్రీధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏడి ఐలయ్య బదిలీపై వెళ్లగా ఇన్చార్జిగా వరంగల్ ఏడిఈ మల్లేశం బాధ్యతలు నిర్వహించారు. ఏడీఈగా విధుల్లో చేరిన శ్రీధర్‌ను విద్యుత్ శాఖ నెక్కొండ రైతు ఏఈ చిరంజీవి, చెన్నారావుపేట ఏఈ జోగానంద్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

గుర్రం జాషువా 129వ జయంతి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కేవీపీఎస్ ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో కవి గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం తప్పట్ల రాజేందర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంటరాని తనంపై అలుపెరుగని పోరాటం చేసిన గుర్రం జాషువా ని ఆదర్శంగా నేటి సమాజంలో జరుగుతున్న కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ములుగు మండల నాయకులు భానోత్ నిరంజన్ కుమార్, తప్పెట్ల వసంత్, నూనెగంటి బిక్షపతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేశారు.



టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీల నజర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పదవీకాలం ముగియనుండడంతో త్వరలోనే టీచర్ ఎమ్మెల్సీకి ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైన విషయం విదితమే. 2025 మార్చి 29నాటికి రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఇందులో నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఒకటి. ఓటర్ల నమోదుకు అక్టోబర్ 30వ తేదీ నుండి నవంబర్ 6వ తేదీ వరకు గడువునిచ్చారు. దీంతో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆశావహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగిన అలుగుబెల్లి నర్సిరెడ్డి, తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పూల రవీందర్‌పై విజయం సాధించిన విషయం విదితమే. అలుగుబెల్లి నర్సిరెడ్డికి కాంగ్రెస్, వామపక్షాలు మద్దతు పలకగా, 'పూల'కు బీఆర్ఎస్, పీఆర్‌టియు సంఘాలు మద్దతునిచ్చాయి. దీంతో ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు.

గత ఎన్నికల్లో గులాబీ పార్టీకి షాక్‌నిచ్చిన టీచర్లు

గత ఎన్నికల్లో తమకు తిరుగేలేదని అతి ఉత్సాహంతో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పీఆర్‌టియు అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు బహిరంగంగానే మద్దతునిచ్చింది. బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేసినా టీచర్లు మాత్రం వామపక్షాలు బలపరిచిన నర్సిరెడ్డిని గెలిపించి బీఆర్ఎస్‌ను గట్టి దెబ్బతీశారు. దీంతో అప్పటి వరకు ఎన్నికల క్షేత్రంలో మాకు ఎదురేలేదనుకున్న గులాబీ దళం నివ్వెరపోయింది.

మరోసారి రంగంలోకి 'అలుగుబెల్లి'

సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోమారు పోటీ చేసే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయంపై మరింత స్పష్టత రావాల్సి వుంది. గతంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డి గత ఎన్నికల్లో పిఆర్‌టియు, బీఆర్ఎస్ బలపరిచిన సిట్టింగ్ ఎమ్మెల్సీ పూల రవీందర్‌పై విజయం సాధించారు. మరోమారు నర్సిరెడ్డి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ సాగుతుంది. ఈ విషయంలో మరింత స్పష్టత మరికొద్ది రోజుల్లో వచ్చే అవకాశముంది.

> మళ్లీ బరిలో 'అలుగుబెల్లి'..?
>
> పీఆర్టీయూ నుంచి 'పూల', 'పింగిళి'ల మధ్య పోటీ..
>
> టీపీయుఎస్ నుంచి 'పులి'..



పీఆర్‌టీయూలో ఇద్దరి మధ్య పోటీ..

గత ఎన్నికల్లో పీఆర్‌టియు అభ్యర్థిగా, బీఆర్ఎస్ మద్దతుతో బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మరోమారు పోటీ చేయడానికి ఉవ్విళ్లూరుతున్నారు. ఈసారి పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి కూడా పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వీరిద్దరి మధ్యలో అభ్యర్థి ఎవరనే విషయం తేలాల్సి వుంది.

టీపీయూఎస్ నుండి సరోత్తంరెడ్డి..?

గత ఎన్నికల్లో పిఆర్‌టియు నుండి పోటీ చేయాలని భావించి గట్టి ప్రయత్నం చేసిన పులి సరోత్తంరెడ్డి ఆ యూనియన్ మద్దతు దక్కకపోవడంతో రెబల్‌గా పోటీ చేశారు. అనంతరం ఆయన బీజేపీలో చేరిన విషయం విదితమే. రాబోయే ఎన్నికల్లో టిపియుఎస్ నుండి పోటీ చేయాలని పులి సరోత్తంరెడ్డి భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికీ బిజెపిలో సరోత్తంరెడ్డి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన సరోత్తంరెడ్డి గతంలో పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. ఉపాధ్యాయవర్గాల్లో పరిచయాలున్న సరోత్తంరెడ్డి మరోమారు పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇదిలావుంటే టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిరెడ్డి సైతం పోటీ చేయాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా వీరిద్దరి మధ్య ఎవరు అభ్యర్థి అవుతారన్నది వేచి చూడాల్సిందే.

కాంగ్రెస్ మద్దతు ఎవరికో..?

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వామపక్షాలతో ఆ పార్టీ సఖ్యతతో ముందుకు సాగుతుంది. ఈ క్రమంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన అభ్యర్థికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా ? లేక మరో అభ్యర్థిని రంగంలోకి దించుతుందా ? అన్నది తేలాల్సి వుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వామపక్షాలు బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి నర్సిరెడ్డికి మద్దతునిచ్చింది.

కార్యదర్శిని కాపాడే యత్నంలో పంచాయతీ అధికారులు

అక్రమాలపై ఉదాసీనత

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ ఎఫెక్ట్

'రాపాకపల్లెలో రాబంధుల రాజ్యం' అనే శీర్షికతో శనివారం 'నవతెలంగాణ' దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన హన్మకొండ జిల్లా పంచాయతీ శాఖ అధికారులు విచారణ నిమిత్తం ధర్మసాగర్ మండల పంచాయతీ అధికారి సయ్యద్ అహ్మద్‌ను విచారణకు పంపారు. శనివారం రాపాకపల్లె గ్రామ పంచాయతీ భవనానికి చేరుకున్న పంచాయతీ అధికారి సయ్యద్ అహ్మద్ పోర్జరీ డాక్యుమెంట్లకు ఇంటి అనుమతులు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి రాజన్‌బాబును వెనుకేసుకురావడం పట్ల బాధితులు విస్మయం వ్యక్తం చేశారు. ఆ ఇంటి అనుమతిని తాను ఇవ్వలేదని, అది నా సంతకం కాదని రాజన్‌బాబు పేర్కొనడం గమనార్హం. అయితే ఆ పోర్జరీ డాక్యుమెంట్‌ను సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి జిల్లా పంచాయతీ అధికారిని గానీ, పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇల్లు కట్టకుండానే ఇచ్చిన ఇంటి నెంబర్‌ను రద్దు చేయడానికి మండల పంచాయతీ అధికారి ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడం పట్ల దీని వెనుక పెద్ద అవినీతి బాగోతం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఒకపక్క 488 గజాల ప్లాటు, మరో వైపు 12గుంటల వ్యవసాయ భూమి అక్రమంగా పోర్జరీ సంతకాలతో అన్యాకాంతమైనా ఇటు పంచాయతీ అధికారులు, అటు రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల బాధితులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఉన్నతాది ,కారులు కల్పించుకుని ఈ అక్రమాలపై విచారణ జరిపి వారిని శిక్షించి మా భూమి మాకు ఇప్పించాలని బాధితురాలు అడిగొప్పుల పద్మ కోరారు.

ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్

స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపీ కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాట్లాడుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. యువత నేటి యుగంలో సోషల్ మీడియాకు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో నడవాలన్నారు. వరంగల్ కవులకు, కళాకారులకు, క్రీడాకారులకు నాయకులకు నెలవు అని తెలిపారు. ఇటీవల మన జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో చెస్‌లో పార ఓలింపిక్స్‌లో అవార్డులు సాధించారన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ యువత దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని తెలిపారు. రాష్ట్రంలోనే రెండో అత్యధిక యువ టూరిజం క్లబ్‌ల నమోదు చేసుకొని ఇటీవల రాష్ట్రస్థాయిలో బహుమతి పొందామన్నారు. సంస్కృతి, వారసత్వం, పర్యావరణ పర్యాటకం సంబంధిత సమస్యలపై యువ టూరిజం క్లబ్, దృష్టి సారించాలన్నారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు పౌష్టిక ఆహారం అందించేలా చైతన్యం కల్పించేందుకు కళాశాలలో పాఠశాలల్లో స్నేహ క్లబ్‌లు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్సవం యువతను ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి వేదికగా నిలుస్తుందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ, సైన్స్‌మేళా సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో, ఇంటింటా ఇన్నోవేషన్‌లో గెలుపొందిన విజేతలకు ఎంపీ, కలెక్టర్, అదనపు కలెక్టర్లు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజం గారెడ్డి, నోడల్ అధికారి నవీన్, నేషనల్ యూత్ అవార్డు మండల పరశురాములు, ప్రిన్సిపల్ శర్మ, ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కైలాష్‌యాదవ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లా సైన్స్‌అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రకృతిని ప్రేమిస్తేనే మానవ మనుగడ

> ఎంత విజ్ఞానం పెరిగినా
>
> మనిషి ప్రకృతిని ఎదురించలేడు
>
> అడవులను సంరక్షించేందుకు
>
> ప్రత్యేక చర్యలు చేపట్టాలి
>
> మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్
>
> మేడారం అడవుల్లో
>
> కూలిపోయిన చెట్ల పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

అడవులను రక్షించాలని, ప్రకృతిని ప్రేమిస్తేనే మానవ మనుగడ ఉంటుందని మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా గత నెల 31న గాలివాన బీభత్సంతో మేడారం-ఏటురునాగారం అడవుల్లో కూలిపోయిన చెట్లను, నష్టపోయిన పోయిన అటవీ ప్రాంతాన్ని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, పార్టీ శ్రేణులతో కలిసి వినోద్‌కుమార్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తాడ్వాయి అడవుల్లో భారీ గాలివాన బీభత్సంతో సుమారు 1500 ఎకరాల్లో లక్షల చెట్లు నేలకొరగడం బాధాకరమని అన్నారు. అందుకే ప్రకృతిని మనిషి ఎదురించలేడని, ఎంత విజ్ఞానం పొందినా ప్రకృతి ప్రకోపానికి గురి కావచ్చని తెలిపారు. ఇలాంటి ప్రమదాలు జరుగకుండా ఉండేందుకు అడవులను రక్షిస్తూ ప్రకృతిని ప్రేమించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అడవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇలాంటి బీభత్సం గ్రామాల్లో గనుక వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ ఘటనపై అటవీశాఖ అధికారులతో మాట్లాడమని 'ఇప్పటి వరకు ఇలాంటి సంఘటన చూడలేదని, అటవీ శాఖ అధికారులు చెప్పారని' వినోద్‌కుమార్ అన్నారు. అరేబియా మహా సముద్రం- బంగాళాఖాతంలో పెను గాలులు ఒకేసారి రావడంతో చెట్లన్నీ నేలమట్టమయ్యాయని తెలిపారు. అదష్టవశాత్తు ఎవరికి కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కానీ జరుగలేదన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క అడవుల సంరక్షణ చర్యలు చేపట్టాలని, రోడ్డు వెంట పెన్సింగ్, ట్రెంచ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, మాజీ ఎంపీపీ గొంది వాణిశ్రీ, మాజీ సర్పంచ్ గుర్రం రమ సమ్మిరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు గద్దం అరుణ, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, మాజీ ఆత్మ చైర్మన్ రమణ, తెలంగాణ జాగృతి ములుగు మహిళా అధ్యక్షురాలు పురి స్వరూప, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ఫారెస్ట్ అధికారులపై దాడి చేసిన నిందితులను
కోర్టులో హాజరుపరచిన పోలీసులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని దామెరవాయి అటవీ ప్రాంతంలో జెసిపి సహాయంతో అడవిని నాశనం చేస్తున్నారని సమాచారం మేరకు, సంఘటనా స్థలానికి వెళ్లి జెసిపిని తీసుకొని వస్తున్న క్రమంలో మధ్యలో ఫారెస్ట్ అధికారులను దాడి చేసి ఘటనలోని నిందితులు గంట సూరజ్‌రెడ్డి, పాండవుల శశిధర్, పాండవుల సాయి రవిచంద్ర, నీరటి శ్రీకాంత్, మాదరి చంటి నాపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో జెసిబిని స్వాధీనం చేసుకొని ఐదుగురు యువకులను అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచి అనంతరం వారిని ఖమ్మం జైలుకు తరలించారు.

దేశ సంస్కతి సాంప్రదాయాలను కాపాడాలి
జిల్లా కలెక్టర్ దివాకర టీస్

నవతెలంగాణ-ములుగు

దేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీస్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ భవనంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు, సైన్స్ మేళా, యువజన కళకారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరై స్వామి వివేకానంద్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయటానికి యువ జన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత తలుచు కుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.జిల్లాలోని కళాకారులు ప్రదర్శించిన యువజన ఉత్సవాలకు మంచి స్పందన లభించింది. జిల్లాలోని కళాకారులు తమ కలలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా యువజన క్రీడా అధికారి ఇంచార్జీ తుల రవి, జిల్లా ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
ఇంచర్ల గిరిజన సంక్షేమ పాఠశాలలో డీఎంహెచ్ఓ సందర్శన

నవతెలంగాణ-ములుగు

మండలంలో ఇంచర్ల గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లోనీ విద్యార్థి జ్వరంతో మరణం సంభవించిన సందర్భంగా రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. అప్పయ్య, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రణధీర్, వైద్య శిబిరాన్ని సందర్శించారు. మరణానికి గల కారణాలను విచారించి, పాఠశాల పరిసరాలను పిల్లల గదులను పరిశీలించారు. ఈ సందరంగా అప్పయ్య మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 67మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్‌సింగ్, ఎల్ఎల్‌పి హెచ్ఎన్, ఎంపిహెచ్ సురేష్, సూపర్వైజర్ దేవేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



గీత కార్మికుల హామీలు అమలు చేయాలి
కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్

నవతెలంగాణ-ములుగు

ప్రతి గీత కార్మికునికి టూ వీలర్ బైక్ లు వెంటనే ఇవ్వాలని, ఏజెన్సీ లో గీత వత్తి చేస్తున్నా ప్రతి గీత కార్మికునికి సెప్టి మోకులు ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటాపూర్, లక్ష్మిదేవిపేట గ్రామాల తాటి వనంలో గీత కార్మికుల సమావేశం కోటగిరి సురేందర్‌గౌడ్, గట్టు శంకర్ గౌడ్‌ల అధ్యక్ష తన శనివారం జరిగిన సమావేశాల కు ముఖ్య అతిథిగా రవిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ఆ మలు కోసం కషి చేయాలని అన్నారు. మెడికల్ బోర్డు విదంగా రద్దు చేయాలనీ తాటి చెట్టు పైనుండి పడిన బాధితులకు ఇచ్చే మెడికల్ సర్టిఫికెట్ ఏరియా హాస్పిటల్ నుండే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్యగౌడ్, మామిండ్ల సంపత్‌గౌడ్, సాంబయ్యగౌడ్, అంతటి రాముగౌడ్, మొగిలిగౌడ్, కొండ తిరుపతిగౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.



ప్రపంచ హృదయ దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ హృదయ దినోత్సవాన్ని వైద్యురాలు చిన్నపాక యమునా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి బిపి, షుగర్, పల్స్‌రేట్ వంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం వైదురాలు యమున మాట్లాడుతూ మానవ శరీరంలో అతి ముఖ్యమైన అవయవం హృదయమని, దాన్ని రక్షించుకోవాలని సూచించారు.



నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | సెప్టెంబర్ 29, 2024 | www.navatelangana.com

మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.చంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని 9 నుండి 12వ తరగతి వరకు నిర్వహిస్తున్న పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వేలేర్ కాంప్లెక్స్ హెచ్ఎం జి రాజన్న, ఎంఈఓ చంద్రమౌళి, తెలుగు ఉపాధ్యాయులు పోతుల ఉమాదేవి, కోటేశ్వరరావు,టి ఎస్ ఆర్ ఎస్ మ్యూజిక్ టీచర్ మానస, సిస్టర్ జ్యోతీ, పిటిఐ లు బాలయ్య, దయానంద్,సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఇంచార్జీలు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఒకల్ మ్యూజిక్,ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, డాన్స్, థియేటర్, విజువల్ ఆర్ట్స్, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ విభాగాలలో ప్రదర్శనలు ఇచ్చి చూపరులను ఆకర్షించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి మాట్లాడుతూ విజేతలైన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివద్ధి జరిగిందని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్యపల్లె, కాట్రపల్లి గ్రామాలలో శనివారం ఆయన స్థానిక కార్యకర్తలతో కలిసి పర్యటించి, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు అరికిళ్ళ ప్రసాద్, సంజీవరావు, గొట్టుముక్కల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, గడిపే విజయ విజయ్ కుమార్, కొమ్ముల శివ, శ్యాంసుందర్ రెడ్డి, మోహన్, కరన్ బాబు, అశోక్, రాకేష్, ఎలీషా, భాస్కర్, మధు, శంకర్, శీను, బిక్షపతి, రవి, చంద్రమౌళి పాల్గొన్నారు.

భగత్ సింగ్ జయంతి అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

షహీద్ భగతసింగ్ జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లస్కర్ బజార్ లోని కామ్రేడ్ భూమయ్య భవన్లో భగత్ సింగ్ 117 వ జయంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ బాలగోని రాకేష్ జిల్లా నాయకులు ఈశ్వర్ రెహమాన్ సిద్దు ధనుష్ అభిరామ్ ప్రసన్న అఖిల రజిని తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : దేశ స్వాతంత్ర్యం కోసం తన చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి భగత్సింగ్ అని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ హై స్కూల్లో శని వారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా దేహాన్ని ముక్కలు చేసినా, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో స్వాతంత్ర పోరాట సమయంలో విద్యార్థుల్లో, యువతుల్లో చైతన్యం నింపిన మహనీయుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి. .ఇస్మాయిల్, రేణుకుంట్ల పవన్ కుమార్, సాయికుమార్, సిద్ధార్థ్, అనూష, ప్రవళిక, శిరీష, అవినాష్, మానస, ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి

నవతెలంగాణ-సుబేదారి

పౌర హక్కుల దినోత్సవం నిర్వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసు మేరకు ప్రతి గ్రామ/పట్టణ కేంద్రాలలో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో గత 6 నెలలుగా డివియంసి సమావేశాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే డివియంసి సమావేశాలు జిల్లా కలెక్టర్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛత హి సేవాలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-దామెర

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా దామెర మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి హాజరై గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తతీయ కన్సోలేషన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, గ్రామ కార్యదర్శి మనోహర్, ఏపీ ఓ శారదా, ఎంపీఓ ఝాన్సీ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసి మహిళలకు ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ ఏర్పాటు చేశారు. హనుమకొండ హంటర్ రోడ్ సుజాతనగర్ సంచార మహిళలకు ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్ర రామ్ చందర్ , దళిత సంచారజాతి మహిళలు అయినటువంటి రోజా, రాంబాయి, సమత, స్వప్న మేరీ రాణి,మంజుల తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన దూదిపాల ఆదిరెడ్డి, సిరిపురం అనసూర్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి మతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ విజయకుమార్, మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, నాయకులు సాంబరెడ్డి, సమ్మయ్య నరసింహారెడ్డి, కిరణ్, మోహన్, కరన్ బాబు, విజయ్, సంతోష్, జీవన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ, హంటర్ రోడ్డులో గల సర్వేనెం. 964లో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఎం హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంటర్ రోడ్డు జూపార్కు నుంచి దీనదయాల్ నగర్ వరకు గుట్టవైపు ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెం. 964లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు నోటరీల పేరుతో తప్పుడు డాక్యుమెంట్లు సష్టించి, అక్రమంగా అక్రమించుకున్నారన్నారు. అలాగే ఆ ప్రభుత్వ భూములను కూడా విక్రయిస్తున్నారు. ఇట్టి విషయాన్ని గతంలో అనగా 2021 లో సంబంధిత జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు ఈ భూమిలో ప్రభుత్వ భూమీ బోర్డ్ కూడా పెట్టడం జరిగింది అని గుర్తుచేశారు. కానీ గత పదిరోజుల నుంచి ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డ్ ను తొలగించి కొందరు వ్యక్తులు ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారని వారిని వెంటనే ఆపాలని అన్నారు. ఉండడానికి ఇండ్లులేక వసతి సౌకర్యాలులేని నీరుపేదలకు పంచాలని అన్నారు. అలాగే ఈ ప్రభుత్వ భూమిని కాపాడి, కబ్జాచేస్తున్న సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, 964 సర్వేనెం. లోగల భూమిని ప్రభుత్వ సర్వేయర్లతో సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అలకుంట్ల యకయ్య, బొల్లారం సం పత్, అలకుంట్ల మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమార్, ప్రశాంతి, శ్వేతా,స్రవంతి, నవ్య చామంతి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ కన్వీనర్గా అంబాల రవీందర్

నవతెలంగాణ-పరకాల

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పరకాల పట్టణ కన్వీనర్ గా అంబాల రవీందర్ ను ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ,జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల కుమారులు శనివారం తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కేవీపీఎస్ గత 26ఏళ్లుగా పోరాడుతూ అంటరానితనం కుల వివక్ష, కుల బహిష్కరణ ,దేవాలయాల ప్రవేశాలు, దళితులని అనేక రకాలుగా వివక్ష చూపుతూ తీవ్ర ఇబ్బందులకు సంపన్న వర్గాలు ఇబ్బందులు పెడుతుండడంతో వారి నియంత్రణకు అనేక విధాలుగా కుల వివక్షణ పోరాట సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నేడు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ కుల వివక్షత జరుగుతూనే ఉందన్నారు.

బృహత్ పిపివీలో బయో ఫెన్సింగ్ మొక్కలు నాటాలి

అడిషనల్ డీఆర్డిఓ శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-శాయంపేట

బృహత్ పల్లెపకతి వనాలలో బయో ఫెన్సింగ్ కోసం కరోండా ముళ్ళ మొక్కలను నాటాలని అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు ఉపాధి సిబ్బందికి సూచించారు. మండలంలోని తహరాపూర్, గోవిందాపూర్, పెద్దకోడేపాక గ్రామాలలోని పల్లె ప్రకతి వనాలను, గ్రామ నర్సరీలను, కమ్యూనిటీ ప్లాంటేషన్, బహత్ పల్లె ప్రకతి వనాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. పల్లె ప్రకతి వనం చుట్టూ బయో ఫెన్సింగ్ కోసం కరోండా మొక్కలు నాటినట్లయితే వాటి నుండి వచ్చే కాయలకు డిమాండ్ ఉంటుందన్నారు. ఈ పండ్లలో ఐరన్, విటమిన్ అధికంగా లభిస్తుందన్నారు. ఉపాధి సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ముగ్గులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిటిసి కే.శ్రీధర్ రావు, ఏపీవో కీర్తి అనిత, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతిహామీ అమలు చేసే తీరుతామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డిఅన్నారు. శనివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ జయానర్సింగ్ కాలేజీ, వడ్డెరకాలనీలో రూ. 15 లక్షలతో అంతర్గత రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 9వ డివిజన్లోని అలంకార్ సమీపంలో కమ్యూనిటీ హాల్ గురుద్వార్ కాంపౌండ్ హాల్, 54వ డివిజన్లో సైడ్ డ్రానేజ్ నిర్మాణ పనులు రూ.5లక్షల వ్యయంతో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం, సైడ్డ్రైన్ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్దిత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలుచేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను ,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు.

ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మారుపాటి వంశిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీత్ఖాన్, అధ్యక్షుడు వినయ్కుమార్, నాయకులు మందరాకేష్, రామకృష్ణ, కొటిల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

- భగత్సింగ్ జయంతి సందర్భంగా రక్తదానం శిబిరం
- డీవైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్



నవతెలంగాణ-నయీంనగర్

హన్మకొండ, భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. శనివారం భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ హన్మకొండ సౌత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు కాకాజి కాలనీలోని జీవన్ బ్లేడ్ బ్యాంక్ లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వినగానే బ్రిటిష్ పాలనపై తిరుగుబాటు చేసిన పౌరుషం గుర్తువస్తుందన్నారు. చావును ధిక్కరించి దేశం కోసం ఉరికొయ్యకు వేలాడిన వీరుడి ప్రాణత్యాగం మదిలో మెదులుతుంది, దేశభక్తిని సిసలైన ప్రతిరూపం, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఎత్తుకొని జాతీయోద్యమన్నీ ఉగ్రుతాలదించిన వీరుడు అని అన్నారు.

ఐతే తన జీవితాన్ని పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్ కన్నా కలలు ఈ దేశంలో ఇంకా నెరవేరలేదు అన్నారు. నేటి పాలకులు భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. నేడు దేశంలో పాలకులు మనుషులను మతాల పేరిట విడగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారని, ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచి మెదళ్లను విషపు భావాలతో కలుషితం చేస్తూ, ఉన్మాదులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రశ్నించే చైతన్యాన్ని అలవర్చుకోవడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి కరుణాకర్, సతీష్, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు ఎన్నాం వేకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్, రంజిత్, రాధిక, ఉమా, మురళి, ప్రశాంత్, అరవింద్, శ్రావణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వేటుతప్పదు : రేవూరి



నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా వేటు తప్పదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గ కార్యకర్తల విస్తత సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కార్యకర్తలు, నాయకులే ముందుండి గెలిపించాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ నాయకులచే గెలిచే వ్యక్తినే ఎన్నుకొని గెలిపించేలా కషి చేయాలన్నారు.కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా వారి ఆకాంక్షే అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని అతి త్వరలోనే నడికుడ మండలంలో ఫుడ్ కోర్ట్ కంపెనీని తీసుకొస్తానని ,ఎంపీడీవో ,పోలీస్ ప్రభుత్వ కార్యాలయంలో నిర్మించేలా కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమం లో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర ప్రదేశ్ కమిటీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వ ర్ణ , మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి ,వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకష్ణ, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహం చేసుకున్న వారిని ఆదుకోవాలి



నవతెలంగాణ-నయీంనగర్

కుల వ్యవస్థక్యాన్సర్ ఎయిడ్స్ జబ్బుల కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారిందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శనివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే కులాంతర వివాహి తుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్ను కెవిపిఎస్ జిల్లా ఆఫీస్ రామ్నగర్లో మంద సంపత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్క డలేని కులవ్యవస్థ కేవలం మనదేశంలో మాత్రమేఉంది ఇది క్యాన్సర్ ఎయిడ్స్ జబ్బులకంటే ప్రమాదకరమైన జబ్బుగా మారిందని, ఓవైపు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంటే మరోవైపు కులాధిపత్యంతో దాడులు దౌర్జన్యాలు కుల దురహంకార హత్యలు జరుగుతున్నాయి, పౌర సమాజం ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గాలను సహించకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 సంవత్సరం నుండి నేటి వరకు మన రాష్ట్రంలో 120 కుల దురహంకార హత్యలు జరిగాయని, నిందితులను గుర్తించి శిక్షించాల్సిన ప్రభుత్వం వారికి అండగా నిలిచారని, కెవిపిఎస్ ఇతర సామాజిక సంఘాలు, వామపక్షాలు బాధితుల పక్షాన పోరాటం చేశాయని, తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా తిరుమల ప్రణయ్, భువనగిరిలో అంబుజి నరేష్, పెద్దపెల్లి జిల్లాలో మంథని మధుకర్ కుల దురహంకార హత్యలు రాష్ట్రాన్ని కుదిపేశాయని గుర్తు చేశారు. కేవీపీఎస్ అనేక పోరాటాల ఫలితంగా జీవో నెంబర్ 12 ద్వారా కులాంతర వివాహితులకు సాంఘిక సంక్షేమశాఖ ద్వారా రూ.2.50 లక్షలు ప్రోత్సాహంగా అందిస్తుంది, అది కూడా బడ్జెట్ లేదని సాకుతో ఇవ్వడం లేదని మండిపడ్డారు. కులాంతర వివాహం చేసుకున్న దంపతులందరూ ఐక్యం కావాలి, కులాంతర వివాహితులకు రక్షణ చట్టం తేవాలి,నగదు ప్రోత్సాహకాన్ని 10 లక్షలకు పెంచాలి , పెండింగ్ ప్రోత్సాహకాలను తక్షణమే విడుదల చేయాలన్నారు.

దాడులు, దౌర్జన్యాలు, కుల దురంకారహత్యలపై అన్ని వర్గాల ప్రజలు, మేధావులు ఖండించాలని కోరుతూ రేపు హైదరాబాదులో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని, హనుమకొండ జిల్లాలోని కులాంతర వివాహం చేసుకున్న జంటలు ఈ సదస్సులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, నాయకులు ఇస్లావత్ రవీందర్, జన్ను సాంబయ్య, రేణికుంట్ల చందర్, బరుపట్ల మహేష్, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు పని భద్రత కల్పించాలని, కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమానికి సిఐటియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య హాజరై మాట్లాడడం జరి ంది. టి.ఉప్పలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇతర ప్రభుత్వ డిపార్టుమెంట్లలోపనిచేస్తున్న నాన్ పర్మినెంట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించి, 26వేల కనీస వేతనం అమలు చేయాలని, ఈ విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మికుల జీవితాలతో ఆటలాడుతూ కార్పొరేట్ శక్తులకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ,కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని టి ఉప్పలయ్య తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, యాజమాన్యాలకు ఊడిగం చేసే విధంగా, బానిసల్లాగా మారుస్తూ 4 లేబర్ కోడ్లను తెచ్చి, ఇక కార్మికులు 12 గంటలు పని చేసే విధంగా, లేబర్ కోడ్లు అమలుకు రూల్స్ రూపొందిస్తున్నారని టి ఉప్పలయ్య విమర్శించారు.గత పది సంవత్సరాలపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాల వల్లనే కార్మికులు ఓటు అనే ఆయుధం ద్వారా కేంద్ర బిజెపికి తగిన బుద్ధి చెప్పి, 63 ఎంపీ సీట్లల్లో ఓడించినప్పటికీ వారికి బుద్ధి రాలేదని, రాష్ట్రంలో బి ఆర్ టి యు టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల ఆ పార్టీకి కోలుకోలేని విధంగా ప్రజలు కార్మికులు బుద్ధి చెప్పారని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు లాగా కాకుండా ప్రజలకు కార్మికులకు మంచి చేస్తదని కార్మికులు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, మర్చిపోవద్దని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి, కార్మికులు, ప్రజలఆదరణ పొందాలని, లేనట్లయితే గత ప్రభుత్వాలకు పట్టిన గతి ఈ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని అన్నారు.

మునిసిపల్ ఇతర ప్రభుత్వ డిపార్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నాన్ పర్మినెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, కార్మిక చట్టాలను, సమాన పనికి సమాన వేతనాలను అమలు చేయాలని ఉప్పలయ్య ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు, సీఐటీయూ నాయకులు మాతంగి నవనీత, కాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు రెంటాల కోటి, ఎర్ర నరేష్, హసన్పర్తి మండల అధ్యక్షులు కార్యదర్శి రేణిగుంట్ల సురేష్, నాగరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, మారపాక అనిల్, ఇమ్మడి సాగర్, జవాన్లు సుధాకర్ రెడ్డి, సతీష్, మౌనిక,శ్రీనివాసు, కరుణ,మంద సువర్ణ,మంద చిన్ని,రోహిత్, కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కార్మికుల డిమాండ్లతో కూడిన మెమోరాండం జిల్లా జాయింట్ కలెక్టర్ కి అందజేయడం జరిగిందని వారు తెలిపారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి

నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యము అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుపేదలకు అందించే కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినిగం చేసుకోవాలని అన్నారు. పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి ,షాద్ ముబారక్ పథకాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి దఢ సంకల్పంతో నిరుపేదల ప్రజల సంక్షేమమే దష్టిగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. గత టీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి లూటీ చేసిందని ,ఇప్పుడిప్పుడే ప్రభుత్వం అభివద్ధి దిశలో ప్రయాణిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా దష్టి పెట్టిందని అన్నారు. అనంతరం పట్టణం ,మండల పరిధిలోని 40 మంది కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ లబ్దిదారులకు 40 లక్షల 4,640/- చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత రామకష్ణ ,ఆర్ డి ఓ డాక్టర్ కే నారాయణ, తహసిల్దార్ వెంకట భాస్కర్, కౌన్సిలర్లు బండి రాణి- సదానందం, మణికొండ సంపత్, జ్యోతి -అనిల్, రాజు ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రేబీస్ వ్యాధి నివారణకు టీకాలను వేయించాలి : కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-నయీంనగర్

పెంపుడు కుక్కలను పెంచుతున్న యజమానులు వాటికి ప్రతి సంవత్సరం రేబీస్ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలను వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ వడ్డేపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. పశు వైద్య ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రేబీస్ వ్యాధి అనేది ప్రాణాంతకమైనదని పేర్కొన్నారు. కుక్కకాటు ద్వారా వ్యాపించే ఈ వ్యాధి నివారణకు పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలను వేయించాలన్నారు. జంతువుల పట్ల కరుణతో ఉండాలని, వాటిని సంరక్షించాలని అన్నారు. జంతు హింసను నివారించాలన్నారు. వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీధి కుక్కలు ఉన్నప్పుడు వాటికి దగ్గరగా వెళ్లొద్దని, వీధి కుక్కలపై వస్తువులు విసరొద్దని, వాటిని చూసి పరిగెత్తకూడదన్నారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకున్నట్లయితే కుక్కకాటు ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చునని అన్నారు. ప్రతి పశు వైద్యశాల ముందు ఆస్పత్రిలో లభించే మందుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలన్నారు. పశు వైద్య కేంద్రాలలో ఏవైన వసతుల కల్పనకు తగిన ప్రతిపాదనలు రూపొందించి పంపించాలన్నారు. వీధి కుక్కల కాటుకు దూరంగా ఉండేలా పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె. వెంకటనారాయణ మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వైరస్ వ్యాధులలో రేబిస్ వ్యాధి ముఖ్యమైనదని అన్నారు. రేబిస్ వ్యాధి నివారణకు టీకాను కనుగొన్న శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ సెప్టెంబర్ 28వ తేదీన మరణించిన రోజును అంతర్జాతీయ రేబిస్ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. రేబిస్ వ్యాధి నివారణకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి పశు వైద్య కేంద్రంలో టీకాలకు సంబంధించిన, ఆసుపత్రి వివరాలను పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, జంతువుల రోగ నిర్ధారణ ప్రయోగ శాల సహాయ సంచాలకులు నాగమణి, వైద్య సిబ్బందితోపాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం సెప్టెంబర్ 29, 2024 www.navatelangana.com

సింగరేణి భాగస్వామ్యం ఒప్పుకునేది లేదు..

కేటీపీపీ ప్రధాన గేటు ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-గణపురం

రామగుండం థర్మల్ ప్లాంట్‌లో లో సింగరేణి భాగస్వామ్యాన్ని ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన గేటు ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి మూడవ రోజు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విద్యుత్ శాఖామంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గృహ, వాణిజ్య వినియోగ దారులకు ముఖ్యంగా రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఇంజినీర్లందరూ కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. టీజీ జెన్కో సింగరేణి ఆధ్వర్యంలో జాయింట్ వెంచర్ గా 1x800 మెగావాట్ల ప్లాంట్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీ జెన్కో ద్వారానే రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ (1x800) నిర్మించాలని వారు కోరారు. అదేవిధంగా పాల్వంచ పాత ప్లాంట్ స్థానంలో 1x800 మెగా వాట్ల పవర్ ప్లాంట్,కేటీపీపీ (స్టేజ్-3) 1x800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తీన్మార్ మల్లన్నపై రెడ్డి జాగృతి చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని తీన్మార్ మల్లన్న టీం జయశంకర్ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. శనివారం తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి అసత్య ప్రచారాలు చేస్తూ హైదరాబాద్‌లో మల్లన్న పై కేసు వేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న సామాన్య ఓసీ ప్రజల ప్రయోజనం కొరకు బీసీ, ఎస్సీ ఎస్టీ ఎస్సీలకు రాజ్యాధికారం కోసం మేమెంతో మాకు అంత అన్న నినాదంతో ప్రతిరోజు జనాభా ప్రాతిపదికన లెక్కలతో సహా ప్రజలకు వివరిస్తుంటే తట్టుకోలేని కొంత మంది రెడ్డి జాగృతి నాయకులు తీన్మార్ మల్లన్నను టార్గెట్ చేస్తూ రాజీనామా చేయాలని, అరెస్టు చేయాలని చేస్తున్నటువంటి ఈదుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎవరైనా తీన్మార్ మల్లన్న పై దుశ్చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల కోసం అనుక్షణం పాటుపడే తీన్మార్ మల్లన్న కోసం రాష్ట్ర బహుజన బిడ్డలంతా అండగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

48వ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలి

కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-గణపురం

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం 48వ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సందర్భంగా రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి కొత్త పాత సంఘాల అనుబంధ నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజన హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులు గౌతమ బుద్ధ, మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, నారాయణ గురు సాహు మహారాజ్, బీర్సా ముండా భాగ్యరాజు వర్మ ఫాతిమాల చరిత్రను యువజన బహుజనులకు చెప్పి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందని, బహుజన రాజ్య స్థాపనకు ముందడుగు వేయాలని వారు వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు సోన్నాయిల వెంకటేష్, ములుగు జిల్లా ఎరుకల సంఘం వైస్ ప్రెసిడెంట్ పాలకొండ భాస్కర్, చిలువేరు ఉదయాకర్, దూడపాక పున్నం, మూల రఘు, ఒంటాల సదానందం, కృష్ణ, అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భగత్ సింగ్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అన్నారు శనివారం జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ 23 సంవత్సరాల వయసులోనే ఈదేశం కోసం ఉరికొయ్యలను, చెరసాలను ముద్దాడిన భగత్ సింగ్ నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశంలో భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యా విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని చలో హైదరాబాద్ కార్యక్రమం సెప్టెంబర్ 27న నిర్వహించిన చలో విద్యార్థి చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జన ధర్నా కార్యక్రమం సందర్భంగా ధర్నా చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వంపై అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించిన ఇంద్ర పార్క్ విద్యార్థి మహాగర్జన ధర్నా లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు బనాయించటం . విద్యార్థుల యొక్క హక్కులను కాల రాసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది మాసాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్, మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయమంటే విద్యార్థులపై అక్రమ అరెస్టు చేసి బెదిరింపులకు గురి చేయడం ఎలా ప్రజా పరిపాలన అవుతుందని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు బదిలీల ద్వారా ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు, యూనివర్సిటీలో వీసీలను తక్షణమే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈరాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి ఇంటితో సహా ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు.నరేష్, కోటేష్, స్వామి, చరణ్, వంశీ, అర్జున్, శివకేశవ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భగత్ సింగ్ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవనంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల జోసెఫ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ భగత్‌సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరమని ప్రభోదించి సూక్తిగా నిలిచి విశ్వాసానికి మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో, విద్యార్థి యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ యువజనుల గుండెల్లో నిలిచిందన్నారు. ఈకార్యక్రమంలో ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు రమేష్‌చారి, పోతుల పవన్, గోలి లావణ్య, గడ్డం స్వరూప, గండి సుమ, గోనెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలి

పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారితో ఇంగ్లీష్ పాఠాలు చదివించి విద్యార్థుల ప్రతిభను అభినం దించారు. విద్యార్థులు ఆంగ్ల పాఠాలు చక్కగా చదవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు. మంచిగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు చేపట్టిన మరమ్మత్తు పనులు, మంచినీటి సౌకర్యం, హ్యాండ్ వాష్, డిజిటల్ విద్యాబోధన వంటి అంశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్మికులు నెలనెలా వేతనాలు చెల్లింపుతోపాటు, గ్యాస్ మంజూరు చేయాలని కోరగా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎంపీడీవో శ్యాంసుందర్, తహశీల్దార్ రవికుమార్, తాజా మాజీ వైస్ ఎంపీపీ బడితెల స్వరూప రాజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బొగ్గులవాగు ప్రాజెక్టుకు సాగు నీరు

కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మల్హర్‌రావు

చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా బొగ్గులవాగు ప్రాజెక్టు కు సాగు నీటిని నింపేందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. పాత రుద్రారం ఊర చెరువు విస్తరణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఊర చెరువు నుండి బొగ్గులవాగు ప్రాజెక్టుకు అనుసంధానం చేస్తూ నీటిని తరలించేందుకు ఇరిగేషన్, అటవీ, రెవెన్యూ అధికారులతో కలిసి బొగ్గుల వాగు ప్రాజెక్టును పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి రుద్రారం ఊర చెరువుకు, ఊర చెరువు నుండి బొగ్గుల వాగుప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు కాలువలు, ఎత్తిపోతల అవసరతపై అధికారులు సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందించాలని ఆదేశించారు. బొగ్గులవాగు ప్రాజెక్టు పూర్తిగా వర్షాధారిత ప్రాజెక్టు అని, అలాకాకుండా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి



నదిజలాల ను బొగ్గులవాగు ప్రాజెక్టుకు తరలించడం ద్వారా బొగ్గుల వాగు ప్రాజెక్టు కింద అదనపు ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు.అనంతరం తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఉపరితల గని పరిశీలించి తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ నుండి గణపురం మండలం చెల్పూరు కేటీపీపీకి బొగ్గును తరలించడానికి ఏర్పాటు చేయబోయే కన్వేయర్ బెల్ట్ గురించి జెన్కో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఉపరితల గని నుండి చెల్పూర్ కేటీపీపీకి ప్రస్తుతం 68 కిలోమీటర్ల దూరం ఉంటుందని కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయడం వల్ల 17.2 కిలోమీటర్ల దూరం మాత్రమే వస్తుందని, రవాణా భారం తగ్గుతుందని తెలిపారు. అంతకుముందు తాడిచర్ల ఎస్సీ కాలనీ ఆర్అండ్ ఆర్ స్థలాన్ని పరిశీలించారు. తదపరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. జూనియర్ కళాశాలలో ఫ్లోర్ మొత్తం దెబ్బతిన్నదని మరమ్మత్తుల నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందించాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్ పూర్తి చేయుటకు అలాగే కళాశాల ప్రారంభం నుండి లోపలి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య, సీఈ సిద్దయ్య, తాజా మాజీ ఎంపీపీచింతలపల్లి మలహల్ రావు, తహశీల్దార్ రవికుమార్‌లు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలి



వైద్యులు అందుబాటులో ఉండాలి ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-చిట్యాల:

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని సామాజిక ఆస్పత్రిని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యుల పట్ల ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు తమకు రోగం వస్తే ప్రభుత్వ ఆస్పత్రిని ఆశ్రయిస్తారని అందుకు అనుగుణంగా వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆయన వైద్యులను కోరారు. రోగులకు వైద్యసేవలు అందించడంలో డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ ఆస్పత్రిలో అందుబాటులో లేకపోవడంతో డాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యచికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడుతున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, చికిత్స అందజేయాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఈసందర్భంగా స్థానికులు ఆస్పత్రిలో వైద్యులు సరిగా లేరని ఎమ్మెల్యేకు విన్నవించారు. గైనకాలజిస్ట్ జనరల్ డాక్టర్స్ పర్మినెంట్‌గా లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు, మహిళలు, గర్భిణీలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో వైద్యులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి జిల్లా నాయకులు దొడ్డి కిష్టయ్య, ముకిరాల మధు వంశీకృష్ణ, రాజకొమురు, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ గంగాధర రవీందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ చిట్యాల:

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జిల్లా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అండ్ అలిమ్ కో-కంపెనీ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని దివ్యాంగుల రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో పెట్టిన నిబంధనల ప్రకారం కొంత మేర మాత్రమే దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్ళు, స్కూటీలు ఇవ్వడం జరిగిందని, ఈప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ బ్యాటరీ సైకిళ్ళు, స్కూటీలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే 1.40 లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఉంటుందని, కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నారు. అనంతరం మండలంలోని జూకల్ గ్రామంలో శ్రీ శరణ్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత



వైద్య శిబిరం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై హన్మకొండకు చెందిన శ్రీ శరణ శరణ్య ఆస్పత్రి వారిని అభినందించారు. మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే కు పూల బొకే లు ఇచ్చి, శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పాలనను కొనసాగించాలి..



సీపీఐ(ఎం) మండల ప్రథమ మహాసభలో జిల్లా కార్యదర్శి బంధు సాయిలు

నవతెలంగాణ-రేగొండ

రేగొండలో సీపీఐ(ఎం) రేగొండ మండల ప్రథమ మహాసభ శనివారం సీపీఐ(ఎం) మండల నాయకులు గుర్రం దేవేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరై మొదటగా జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పరిపాలన పార్టీలతీతంగా జరగాలన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి రాకముందు, అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు ఇల్లు కట్టించి వారికి రూ.10 లక్షల మంజూరు చేస్తానని మరిచిపోయారన్నారు. జీరో అకౌంట్ ఖాతాదారులకు రూ.15 లక్షలు వారి ఖాతాల్లో జమ చేస్తానని నమ్మబలికారని, అటవీ హక్కుల చట్టాలకు భద్రత, పటిష్టతకు కృషి చేస్తానని అన్నారని గుర్తు చేశారు. వామపక్షాలు ఎన్నో ఏళ్లుగా ఉద్యమ పోరాటాలు చేసి సాధించుకున్న అటవీ హక్కు, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. బ్రిటిష్ కాలం నుండి కార్మికులు అనేక పోరాటాలు చేసి 49 కార్మిక చట్టాలు సాధించుకుంటే వాటిని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 178 వేతనంతోనే బ్రతకాలని ప్రధాని మోడీ అంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ తన యొక్క ప్రయత్నాలను విరమించుకోకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు, సకలజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పరిపాలన కొనసాగించాలన్నారు. దసరా తర్వాత ఇందిరమ్మ కమిటీలు వేయనున్నట్లు అందులో పార్టీలతీతంగా కమిటీలను వేయాలని ఆయన అన్నారు. అన్ని పార్టీల వారిని ఇందిరమ్మ కమిటీల్లో తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్టీలకతీతంగా పాలన కొనసాగించాలని ఇది ప్రజా పాలన, సంక్షేమ పాలన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నారన్నారు. గ్రామాల్లోని సమస్యల మీద దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా పాలన కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిఎడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంభిస్తున్న పరిపాల విధానాలపై రానున్న రోజుల్లో జన సమీకరణ చేసి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కోడెం శంకర్, సాయిని ఆదిరెడ్డి, రాలేంక కుమార్, గుర్రం మంజుల, శిరిమిల లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

ఎస్సీఈయూ(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు



నవతెలంగాణ-కోల్‌బెల్ట్:

సింగరేణిలో లాభాల వాటా ప్రకటనపై సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికులలో గందరగోళాన్ని సృష్టి స్తున్నదని సింగరేణి కాల రీస్ ఎంప్లాయిస్ యూని యన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆరోపించారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-1, 5 గనులలో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏఐటీయూసీ సింగరేణి స్థూల లాభం, నికర లాభంపై గందరగోళం సృష్టిస్తూ, నికర లాభంపై కేవలం 16.9 %శాతం సాధించి, లాభాలను పక్కదారి పట్టించి కార్మికుల మధ్య తలెత్తుకుని తిరగలేని పరిస్థితి తెచ్చుకొని, కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి పరిశ్రమ రికార్డు స్థాయిలో రు.4701 కోట్ల లాభాలు అత్యుత్తమ అవార్డులు, రికార్డు స్థాయిలో ఉత్పత్తులు సాధిస్తున్న ఇంత మంచి సంస్థకు ఆర్థిక సంక్షోభం లో ఉండడానికి ప్రధాన కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణమన్నారు. కరెంటు , బొగ్గు డబ్బులు పరోక్షంగా గత ప్రభుత్వం రూ.30 వేల కోట్లకు పైగా ఇవ్వక పోవటం వల్లనే ఈదుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ తప్పిదాలనుండి గుణపాఠం నేర్చుకొని ఆవిధానాలను మార్చుకోవాల్సింది పోయి ఆవిధానాలనే కొనసాగిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. అందులో భాగంగా లాభాల వాటా చెల్లింపులో ప్రభుత్వం నుండి కంపెనీకి రావాల్సిన డబ్బుల విషయం నిదర్శనమన్నారు. కంపెనీకి చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి ఆర్థిక సంక్షేమం నుండి గట్టెక్కించాల్సిన బాధ్యత, సింగరేణిలో రాజకీయ జోక్యం కూడా లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. వైద్య సౌకర్యాలో సంక్షేమ కార్యక్రమాలపై ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈసమావేశంలో బ్రాంచ్ నాయకులు తోట రమేష్, శ్రీనివాస్, రత్నం, మహేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ జోన్‌లో ఉన్న గృహాలు సేకరించాలి

కలెక్టర్‌కు విన్నవించిన నిర్వాసితులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ఓసీపీకి 500 మీటర్ల డేంజర్ దూరంలో ఉన్న ఇండ్లు, భూములు సేకరించి పరిహారం, ప్యాకేజీ అందేలా చర్యలు చేపట్టాలని తాడిచెర్ల, కాపురం భూనిర్వాసితులు శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు విన్నవించారు. ఈసందర్భంగా డేంజర్ జోన్‌లో నివాస గృహాలను సేకరించడం కోసం తొందరగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లుగా, ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ తాను ప్రభుత్వం, జెన్‌కో అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చినట్లుగా వివరించారు. ఓసిపి బాంబుల దెబ్బలతో ఇండ్లు, ఇంటి గోడలు కూలుతున్నట్లుగా వాపోయారు.

గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా ఎక్సైజ్ శాఖ ఎంపిక చేసిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచల పంపిణీ కార్యక్రమం శనివారం భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని 75 మంది కల్లు గీత కార్మికులకు(గౌడన్న) కాటమయ్య రక్షణ కవచాలను అందించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు, గీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈవోలకు సన్మానం..



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్, పలిమెల మండలాలకు నూతనంగా నియామకమైన ఎంఈఓలు డి.శంకరయ్య, వెంకటరాజ్యంలను శనివారం మండల ఎమ్మార్సీ కార్యాలయంలో రెండు మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు అందవలసిన పాత బకాయిలను చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో మహదేవ్‌పూర్ మండల అధ్యక్షురాలు కె.శారద, రెండు మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు సీహెచ్.వెంకటమ్మ మల్లమ్మ, బుజ్జమ్మ అనుముల, మల్లక్క, సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

సెల్ టవర్‌ను తొలగించాలని ధర్నా..



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజల ఆరోగ్యానికి హానికరంగా ఉన్న సెల్ టవర్‌ను తొలగించాలని మాజీ కౌన్సిలర్ రేగుల రాకేష్ అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలోని 25వ వార్డులో ఎయిర్‌టెల్ సెల్ టవర్‌ను తొలగించాలని కాలనీవాసులతో సెల్ టవర్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రేగుల రాకేష్, మాట్లాడుతూ సెల్ టవర్ రేడియేషన్ వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని. సెల్ టవర్‌ను తొలగించాలని అనేక పోరాటాలు చేసినా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని తక్షణమే సెల్ టవర్ తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల కాలనీ ప్రజలను కూడగట్టి ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాలనీ వసూలు మెండు దేవేందర్, చింతల నర్సయ్య, తుమ్మల స్వామి, పూనమ్ ప్రకాష్, శ్రీనివాస్, చింతల లత, నవీన్, ఇటుకల శంకర్, రాధ, లక్ష్మి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్న కమలానంద భారతీస్వామి



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గన్నవరం భువనేశ్వరి పీఠాదిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి వారు శనివారం శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు, రాజగోపురం ముందు నుండి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పీఠాధిపతులు వారు శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం శ్రీ పార్వతీ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి ఆలయంలో పీఠాధిపతులవారు భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితాలో తప్పొప్పులు సవరి ంచాలని, అభ్యంతరాలు తెలుపాలని, అధికారులు సమయం ఇవ్వగా ఈనెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరించి తుది జాబితాను శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట తుది ఓటరు జాబితా ను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామ పంచాయతీల ఎదుట ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
ఆదివారం | సెప్టెంబర్ 29, 2024 | www.navatelangana.com

అవినీతి అధికారులకు అడ్డాగా మారిన కలెక్టరేట్

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి



నవతెలంగాణ-జనగామ

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం అవినీతి అధికారులకు అడ్డాగా మారిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి మండిపడ్డారు. శనివారం సీపీఐ(ఎం)జనగామ పట్టణ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బూడిద గోపి పాల్గొని మాట్లాడుతూ పోరాటాలు ఉద్యమాలు నిర్బంధాలు జైలు కేసులు ఎంతో మంది త్యాగాలతో కొట్లాడి సాధించుకున్న జనగామ జిల్లాలో అవినీతి అధికారుల వల్ల జిల్లా పేరు భ్రష్టు పట్టిపోతున్నదని విమర్శించారు. దీంతో జిల్లా ఔన్నత్యం గౌరవం దిగజారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ జిల్లాలో ఉన్నత స్థాయి అధికారుల అవినీతి బాగోతాలు ఈమధ్యకాలంలో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని తెలిపారు. గతంలో ఐబి డిఈ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రజిత, వైద్యజిల్లా అధికారి అవినీతికి పాల్పడుతూ ఏసీబీ అధికారులకు దొరికిపోయారన్నారు. ప్రజల వద్ద అనేక కారణాలు సాకులు చూపి వారి ఫైల్లను పెండింగ్లో పెట్టి లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడి సస్పెండ్ కు గురవుతున్నారన్నారు అని తెలిపారు. అయినప్పటికీని జనగామ జిల్లాలో పనిచేస్తున్న అధికారులకు భయం లేకుండా ఉందన్నారు. నిన్నటి రోజున స్వయంగా సమీకత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఆర్ అండ్ బి ఈఈ హౌ స్సేన్ ఏటిఓ రవీందర్ దేశం కోసం పనిచేసిన జవానును ఇబ్బంది పెట్టి రూ.14 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయమే లంచ అవతార్లకు కేంద్రంగా మారిందని విమర్శించారు. జిల్లా కలెక్టర్‌గా ఉన్న రిజ్వాన్‌బాషా పరిపాలన తీరు ఏరకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని స్పష్టం చేశారు. పర్యవేక్షణలో కలెక్టర్ విఫలం అయ్యారు అని అర్థమవుతుందన్నారు.కలెక్టర్ ఉదాసీనంగా ఉన్నాడు కాబట్టే అధికారులు ఇష్టా రాజ్యంగా లంచాలకు ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు డిపార్ట్మెంట్ల వారిగా పెండింగ్ ఫైళ్లను పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్టయితే లంచాలు తీసుకునే అధికారులు భయపడేవారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాలో అవినీతి అక్రమాలు జరగకుండా ఉన్నత స్థాయి రాష్ట్ర అధికార చే అన్ని డిపార్ట్మెంట్లలో పెండింగ్ ఫైల్ అన్ని పరిశీలన చేసి అవినీతి అక్రమాలను అరికట్టాలని అన డిమాండ్ చేశారు. లేకుంటే లంచగొండి అధికారుల అవినీతికి వ్యతిరేకంగా బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండి హజార్, కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, పందిళ్ళ కళ్యాణి, మంగ బీరయ్య, గట్టయ్య, గాజుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తాటికొండకు బీటీ రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించాలి

- సీపీఐ(ఎం)మండల కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి వెళ్ళే బీటీ రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తాటికొండలో గ్రామ మహాసభ మండల కమిటీ సభ్యులు సిద్దుల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్యతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించి మహాసభను ఉద్దేశించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న నడయాడిన గ్రామంగా తాటికొండకు గొప్పపేరుందని, పర్యటక ప్రాంతంగా ప్రకటించి అభివద్ధి చేయాలని అన్నారు. తాటికొండ, కొత్తపల్లి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే గుంతలమయంగా మారి, రహదారి సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అధికారులు స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం పార్టీతోనే అన్ని వర్గాల ప్రజా సమస్యకు పరిష్కారం అవుతున్నాయని, ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మారపాక మధు, ఉమ్మగోని రాజు, తుర్పాటి కనకయ్య, అనంతపురం బుచ్చయ్య, పూల శ్రీనివాస్, వైట్ల బిక్షపతి, అనంతపురం శంకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాటికొండ గ్రామ శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ సిద్దుల సుదర్శన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

- మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అక్రమంగా మట్టి, ఇసుక సహజ వనరులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. విజయ్ కుమార్ హెచ్చరించారు. గ్రామంలో అనుమతులు లేకుండా, అక్రమంగా మట్టి తరలిస్తున్నారని గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ ఎంపీఓ మధుసూదన్ అధ్యక్షతన జరిగింది. ఈ క్రమంలో గ్రామంలో అక్రమంగా జరుగుతున్న మట్టి తరలింపుపై అధికారులకు గ్రామస్థులు వివరించారు. అధికారులు స్పందించి అడ్డుకట్ట వేస్తేనే ఈ అక్రమ తవ్వకాలు ఆగుతాయని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా టీమ్ లుగా ఏర్పడి అక్రమ తవ్వకాలు, రవాణాకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. ఎక్కడైనా మట్టిని తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నామని, ప్రజలు సహకరించాలని, సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఎవరైనా సరే మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేదని, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సరస్వతి, ఎస్సై నవీన్ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి స్నేహ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తడి చెత్త పొడి చెత్తపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-లింగాలఘణపురం

తడిచెత్త, పొడిచెత్తను వేరువేరు చేసి ఇవ్వాలని జడ్పీ సిఈఓ సరిత అన్నారు. శనివారం మండలం లోని స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా సిరిపురం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సమావేశంలో జడ్పీ సిఈఓ సరిత హాజరై తడి చెత్త పొడి చెత్త పరిసరాలు శుభ్రత లో మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి చెత్తను పొడిచెత్తను మీ ఇంటి వద్దనే చెత్త బుట్టల ద్వారా వేరు చేసి ఇవ్వాలని తెలిపారు, సమావేశం తర్వాత గ్రామంలో కొందరు ఇళ్ల వద్దకు వెళ్లి చెత్త ఏ విధంగా ట్రాక్టర్‌లో వేస్తున్నారని అడిగి తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపిడివో జలంధర్‌రెడ్డి, ఏపిఎం శంకరయ్య,ఎంపిఒరఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి లు, సిసి శ్రీకాంత్ రెడ్డి, మహిళ సంఘాల అధ్యక్షురాలు ,కార్యదర్శి లు అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల పాఠశాలలో సీడ్ బాల్స్ తయారీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

వాసవి క్లబ్ గవర్నర్ పిలుపుమేరకు వాసవి క్లబ్ లింగాల గణపురం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలం లోని నెల్లుట్ల ప్రభుత్వ పాఠశాలలో 5500 సీడ్ బాల్స్ తయారీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ వాసవిన్ గట్టు వెంకటేశ్వర్లు , క్లబ్ అధ్యక్షులు దారం అశోక్ , ప్రధాన కార్యదర్శి మెతుకు అనంత రాములు,కోశాధికారి బెలీద శ్రీధర్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గోడిశాల శివరామకష్ణ ,వాసవి క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తాటికొండకు వెళ్ళే బీటీ రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-స్టేషన్‌ఘపూర్



మండలంలోని తాటికొండ గ్రామానికి వెళ్ళే బీటీ రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తాటికొండలో గ్రామ మహాసభ మండల కమిటీ సభ్యులు సిద్దుల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్యతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించి మహాసభను ఉద్దేశించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న నడయాడిన గ్రామంగా తాటికొండకు గొప్పపేరుందని, పర్యటక ప్రాంతంగా ప్రకటించి అభివద్ధి చేయాలని అన్నారు. తాటికొండ, కొత్తపల్లి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే గుంతలమయంగా మారి, రహదారి సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మారపాక మధు, ఉమ్మగోని రాజు, తుర్పాటి కనకయ్య, అనంతపురం బుచ్చయ్య, పూల శ్రీనివాస్, వైట్ల బిక్షపతి, అనంతపురం శంకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాటికొండ గ్రామశాఖ కార్యదర్శిగా కామ్రేడ్ సిద్దుల సుదర్శన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీపీఐ(ఎం) పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీపీఎం పార్టీ నిత్యం చేసే ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం అవుతుందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. శనివారం చిల్పూర్ మండలంలోని క్రిష్టాజిగూడెం 9వ గ్రామ మహాసభ మండల కమిటీ సభ్యులు పోలు సంపత్ అధ్యక్షతన జరిగింది. తొలుత పార్టీ సీనియర్ నాయకులు సాదం పరమేష్ ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు కొడేపాక యాకయ్యతో కలిసి మాట్లాడుతూ మల్లన్న గండి కాలువల పెండింగ్ పనులను తక్షణమే పూర్తిచేసి పంట పొలాలకు సాగునీరు అందించేందు కు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. పూర్తిస్థాయిలో ఏలాం టి షరతులు లేకుండా రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు.

వానాకాలం సీజన్ పూర్తికావస్తున్న రైతుభరోసా అందించకపోవడం స రైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోకుండా మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రత్యేక అధికారుల పరిపాలనలో వీధిలైట్లు, మురుగు కాలువలు, సీసీ రోడ్లు, శుద్ధ త్రాగునీటివంటి మౌళిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు. నియోజక వర్గ కేంద్రంకు వెళ్ళే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

అక్కడక్కడా ప్రమాద ఘంటికలుగా రోడ్డు పక్కనే బావులు ఉండటంతో ప్రయాణం ప్రాణసంక టంగా మారిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడి యం శ్రీహరి స్పందించి సమస్యలు పరిష్కారం చే యాలని కోరారు. అనంతరం గ్రామశాఖ నూతన కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) గ్రామశాఖ కార దర్శిగా పోలు సంపత్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సాదం పరమేశ్ ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో గద్ద కుమార్, సాదం రామరాజు, ఊరడి మల్లయ్య, నారబోయిన బిక్షపతి, సాదం రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

నవతెలంగాణ-జనగామ



బిజెపి పాలనలో భారతదేశంలో మహిళలకు రక్షణ లేదని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈర్రి అహల్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానాలు విమర్శించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జనగామ పట్టణ రెండవ మహాసభలు స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో కొండా వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో మహిళలకి రక్షణ లేకుండా పోయిందన్నారు. బేటి బచావో బేటి పడావో అని సూక్తులు చెప్పుతూ గొప్ప గొప్ప మాటలు వల్లిస్తున్నారని, కానీ పసి పిల్లలపై వయస్సుతో నిమిత్తం లేకుండా అత్యాచారాలు హత్యలు పెరిగాయన్నారు. అదుపు చేయాల్సిన ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడకుండా నిందితుల పక్షాన నిలబడుతుందన్నారు. మహిళలపై అగత్యాలకు పాల్పడుతున్న వారికి దండలేసి ఊరేగిస్తూ రౌడీలకు గుండాలకు ఊడిగం చేస్తున్నారన్నారు. అలాంటి బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేల స్థాయిలో ఉన్నవాళ్లే ఆడవాళ్లను కించపరుస్తూ వాళ్లనే దోషుల్ని చేస్తూ ఆడవాళ్ళ బట్టల వల్లనే అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నయని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు అని విమర్శించారు. పక్కలో పడుకున్న పసిపాప లపై వద్ధ మహిళలపై వయస్సుతో నిమిత్తం లేకుండా అత్యాచారాలు హత్యలు ఏ బట్టల వల్ల జరుగుతున్నాయని వారు ప్రశ్నించారు. దేశానికి బంగారు పథకాలు సాధించిన రెజర్లపై ఆ సంఘం అధ్యక్షుడు ఎంపీ బ్రిడ్జిభూషణ్ వేధింపులకు గురి చేశాడని, ఆ పదవి నుంచి తొలగించాలని దాదాపు ఆరు నెలల పాటు రెజలర్లు ఢిల్లీ వీధుల్లో పోరాటం చేసిన ప్రధానమంత్రి మోడీ పట్టించుకోలేదన్నారు. మణిపూర్ లో మహిళలలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన ప్రధానమంత్రికి కనిపించలేదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్న వారి పై అధికారులతో వేధింపులు తప్పడం లేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా ఉచిత బస్సు, జీరో కరెంటు బిల్లు, గ్యాస్ సబ్సిడీ ఇస్తుందన్నారు. వీటిలో ఉచిత బస్సు మాత్రమే అమలు అయ్యిందని, ఉచిత బస్సుల్లో రద్దీ పెరిగినందున మహిళలని కించపరుస్తూ మాట్లాడుతున్నార న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది అన్నారు. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు బానిసలై ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. కల్తీ మద్యం, ఏరులైపాడుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విచ్చలవిడిగి మద్యన్ని అరికట్టి ధరలను నియంత్రించాలని ఈ సందర్భంగా వారి డిమాండ్ చేశారు. లేకుంటే మహిళలను ఐక్యం చేసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

5వ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ

ఐద్వా పట్టణ నూతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐద్వా పట్టణ అధ్యక్షులుగా బండ రమాదేవి, -కార్యదర్శిగా పందిళ్ళ కళ్యాణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీ సహాయ కార్యదర్శిగా కొమ్మ గళ్ళ మని, దేవులపల్లి సౌందర్య, గజ్వేల్లి మానస, ఏనుగుల కమల, ఉపాధ్యక్షురాలుగా పగిడిపల్లి బాలమణి, గజ్వేల్లి మానస, ఎండి గౌస్య, దూసరి నాగమణి, ఎర్ర రజిత, బిట్ల లక్ష్మి సౌందర్య, రేణుక, 25 మంది సభ్యులతో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో నిరంతర పోరాటం

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశం కోసం పోరాటం చేసి చిన్న వయస్సు లోనే ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేంతవరకు పాలకులపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి అన్నారు. శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో భగత్ సింగ్ 117 వ, జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. దేశం కోసం యుక్త వయసులోనే ప్రాణత్యాగం చేసి దేశంకోసం ఉరితాడు ముద్దాడిన యోధుడు అని కొనియాడారు భగత్ సింగ్ పన్నెండేళ్ల వయసులో ఉన్నప్పుడు జలియన్ వాలాబాగ్ దుర్ఘటన జరగగా ఆ సంఘటన ఆయన వ్యక్తిత్వం పై పెను ప్రభావం చూపిందిని, ఆ యుద్ధ భూమిని ముద్దాడి అక్కడ రక్తం తో తడిసిన ఆ మట్టిని తన గదిలో పెట్టుకుని నిత్యం బ్రిటిష్ వారిపై పగ తీర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాడని అన్నారు. ఆయన పేరు చెబితే శత్రువుల గుండెల్లో వణుకు పుట్టేదని భగత్ సింగ్ మాటలు తుపాకీ తూటాల కన్నా విలువైనవి అని నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని అందరికీ విద్య, ఉపాధి కోసంపోరాటాలు చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మొలుగురి అశోక్, నాయకులు శ్రీకాంత్, రాజు, అనీల్, కుమార్ రవితేజ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఎంపికైనందుకు మండల ప్రజా పరిషత్ అధికారి పెద్ది ఆంజనేయులు శనివారం అభినందనలు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈనెల 25 ,26 తేదీలలో ఆట పోటీలను నిర్వహించగా జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎంపికైన ప్రభుత్వ పాఠశాల పరకాల పదో తరగతి కేకు తేజస్విని, 9వ తరగతి చదువుతున్న బి అనూష ఫుట్బాల్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ ,సాంబయ్య లు విద్యార్థులను సన్మానించారు.



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పోగుల సారంగపాణి అన్నారు. మండలంలోని చాగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన పిల్లలమర్రి రఘుపతిని సన్మానించారు. పాఠశాలకు ఆయన చేసిన సేవల్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొమురయ్య, ఉపాధ్యాయులు ప్రకాశం, పూర్వ విద్యార్థి రాజేష్‌లు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

నవతెలంగాణ-నయింనగర్

జాషువా కవిత్వం దళిత ఉద్యమాలకు దిక్సూచి అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం జిల్లా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య ,జిల్లా కార్యదర్శి మంద సంపత్ ఆధ్వర్యంలో శనివారం గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం హన్మకొండ అంబేద్కర్ సెంటర్లో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ, భారతీయ సమాజంలో పాతుకుపోయిన కుల పీడనను తీవ్రంగా నిరసిస్తూ ఆయన రాసిన గబ్బిలం అనే కావ్యం భారతదేశంలోని కుల వ్యవస్థకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, రేణికుంట్ల చందర్, జన్ను సాంబయ్య, దాసరి నరేష్, కనుకం సదానందం, ఒంటెల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యా సమాజానికి అవసరం

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఇంజనీరింగ్ విద్యా సమాజానికి ఎంతో అవసరం అని వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి అన్నారు.శనివారం కిట్స్ వరంగల్ ఆడిటోరియంలో లింక్‌డిన్ ఎసెన్షియల్స్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ప్రొఫెషనల్ గ్రోత్ కోసం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ సెషన్‌లోని ముఖ్య భాగాలు లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ ఆప్టిమైజేషన్, నెట్‌వర్కింగ్ వ్యూహాలు,జాబ్ సెర్చ్ టెక్నిక్‌లను కవర్ చేశాయని తెలిపారు.వత్తిపరమైన అభివద్ధిలో నెట్‌వర్కింగ్ పాత్ర కీలకం అని తెలియజేశారు. ఈ సెషన్ విద్యార్థులకు అవసరమైన కెరీర్-బిల్డింగ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడంలో కిట్స్ వరంగల్ నిబద్ధతను హైలైట్ చేసింది ఇంజనీరింగ్ విద్యార్థులను తీర్చిదిద్దే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐస్యేర్ ఆర్‌ఈ హెడ్, ప్రొఫెసర్, డాక్టర్ కె రాజ నరేందర్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్‌ఓ, డా. డి.ప్రభాకరా చారి, అన్ని హెచ్‌డిలు, అందరు డీన్‌లు, సేయిల్ విద్యార్థి ప్రతినిధులు, మా కళాశాల అన్ని విభాగాలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

1న కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- సంస్మరణ సభ కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ-జనగామ

అక్టోబర్ 1వ తేదీన జనగామ పట్టణంలో :కార్మికోద్యమ నేత, సిపిఎం నేత అమరజీవి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూకు కనుక రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభ కరపత్రాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ చిన్ననాటి నుండే 1984లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి నాయకుడిగా విద్యార్థి సమస్య లపై అనేక ఉద్యమాలు నడిపాడన్నారు. యువజన నాయకుడిగా, కార్మిక నాయకుడిగా ఉమ్మడి వరంగల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడిగా, జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా, జనగామ మున్సిపల్ సిపిఎం ఫ్లోర్ లీడర్ గా అనేక బాధ్యతలను నిర్వర్తించి పార్టీలో ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న త్యాగశీలి శీనన్న అని కొనియాడారు. జిల్లాలో నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు అని తెలిపారు. జనగామ ప్రజల ఆపద్బాంధవుడిగా ప్రజల మన్ననలు పొందిన మహనీయుడు, ఉత్తమ కమ్యూనిస్టు కామ్రేడ్ శీనన్న అని పేర్కొన్నారు.

సంస్మరణ సభకు తమ్మినేని రాక

ఎర్రజెండా ముద్దుబిడ్డ పొట్ల శ్రీనివాస్ సంస్కరణ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఈ సంస్మరణ సభలో పాల్గొంటారన్నారు. అక్టోబర్ 1న ఉదయం 11:30 గంటలకు ధర్మ కంచెలోని సంగరి ఇండ్ల చౌరస్తాలో జరిగే సంస్కరణ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రీ అహల్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టౌన్ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా చందు నాయక్, ఎండి.షబానా, నాయకులు బొట్ల శ్రావణ్, పందిళ్ళ కళ్యాణి, సందీప్, సురేష్, శ్రీకాంత్, సౌందర్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అన్ని దానాల్లో కంటే రక్తదానం మహాదానమని, ఆగిపోతున్న శ్వాసకు ఊపిరి పోసే నేస్తమని లయన్ క్లబ్ ఆఫ్ మిలీనియం జనగామ పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరాం శ్రీనివాస్ అన్నారు. క్లబ్ అధ్యక్షులు గాదె నర్సింహులు అధ్యక్షతన క్లబ్ సభ్యుడు బైరు వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా శనివారం క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. అలాగే స్థానిక జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ పూర్ణ చందర్, క్లబ్ కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బాబు, దాసరి సుమన్, డాక్టర్ మోర్తాల దివ్య, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బొమ్మకూరు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు శనివారం డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా నాయకులు శివరాత్రి కుమార్ తదితరులు కోరారు. మండలంలోని పసరమడ్ల గ్రామ రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని కొమ్మూరికి వివరించారు. దీంతో స్పందించిన ప్రతాప్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. రైతుల కోరిక మేరకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి పొదలలవ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోధర్మభిక్షం మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల పరిపా లనలో దేశం గురించి ఆలోచనలు చేసి 21వ ఏటా తన ప్రాణాన్ని దేశం కోసం త్యాగం చేసిన గొప్ప కమ్యునిస్టువాది భగత్ సింగ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటాల్లో అలు పెరగని పోరాటం, బ్రిటిష్ పాలకుల అధికారాన్ని, దేశ ప్రజలకు ఇవ్వడంలో ముఖ్యపాత్ర వహించారన్నారు. పన్నెండేళ్లకే భారత జాతి విముక్తికోసం, పద్నాలుగేళ్లకే భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అడుగు పెట్టాడని, ఇరవైమూడేళ్లకే తన ప్రాణం బలిదానం చేసి యువతరంలో జ్వాలను రగిల్చిన ధైర్యశాలి భగత్ సింగ్. అన్నారు. భగత్ సింగ్‌ధీరత్వానికి మారుపేరుగా,నవతరానికి ఒక స్ఫూర్తితో భయమెరుగని భారతీయుడు భగత్‌సింగ్ అని వర్ణించారు. నేటి విద్యార్థి, యువజన లోకం భగత్ సింగ్ ఆశయ సాధనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు యాకన్న రాథోడ్, ఆర్య, వంశీ, మహేష్, అక్షిత్‌లు పాల్గొన్నారు.

నెల్లుట్ల పాఠశాలలో సీడ్ బాల్స్ తయారీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

వాసవిక్లబ్ గవర్నర్ పిలుపుమేరకు వాసవి క్లబ్ లింగాల గణపురం మండ ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలం లోని నెల్లుట్ల ప్రభుత్వ పాఠశాలలో 5500 సీడ్ బాల్స్ తయారీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ వాసవిన్ గట్టు వెంకటేశ్వర్లు , క్లబ్ అధ్యక్షులు దారం అశోక్ , ప్రధాన కార్యదర్శి మెతుకు అనంత రాములు , కోశాధికారి బెలీద శ్రీధర్ , ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గోడిశాల శివరామకష్ణ ,వాసవి క్లబ్ సభ్యులు , పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

నవతెలంగాణ 5
మహబూబాబాద్
ఆదివారం సెప్టెంబర్ 29, 2024 www.navatelangana.com

రాజీ మార్గమే రాజమార్గం..
సీనియర్ సివిల్ జడ్జీ సురేష్



నవతెలంగాణ-మహబూబాబాద్
లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేసుకోడం వలన ఇరుపక్షాలు గెలిచి నట్లేనని అదే కోర్టులో జడ్జిమెంట్ వస్తే ఒక పక్షమే గెలుస్తుందని, మరో పక్షం ఓడిపో తుందని, ఓడి పోయినోడు కోర్టులో ఏడిస్తే, గెలిచినోడు ఇంటికిపోయి ఏడుస్తాడని సామెత అందుకనే లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకుని ప్రశాంతమైన జీవితం గడపాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ చెప్పారు.మహబూబాబాద్ ఇన్‌ఛార్జ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.రవీంద్రశర్మ అదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ పైవిధంగా మాట్లాడారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, జిల్లాకోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, జిల్లా కోర్ట్ పరిపాలనధికారి క్రాంతికుమార్, న్యాయవాదులు,పోలీసు అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు

మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డికి శుభాకాంక్షలు..



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిని మండలంలోని కల్వలలో శనివారం మర్యాద పూర్వకంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వోలం ప్రభు కిరణ్ ఆధ్వర్యంలో వ్యాపారులు కలిశారు. ఇటీవలే నూతనంగా చైర్మన్ గా గంట సంజీవరెడ్డి నియామకమైనందుకు ఆయనకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యాపారులు శ్రీరాం కిరణ్, గార్లపాటి ప్రదీప్, కొడకండ్ల సంపత్ రెడ్డి, కొత్తకొండ ఆకాష్, మచ్చిక అశోక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖాధికారిగా అనితాదేవి బాధ్యతల స్వీకరణ
ఘన సన్మానం..



నవతెలంగాణ-మరిపెడ
మరిపెడ మండల విద్యా శాఖాధికారిణిగా ప్రధానో పాధ్యా యురాలు గాదె అనితా దేవి శని వారం పదవీ భాధ్యతలు చేప ట్టారు. ఈసం ధర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బృందం వారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి సన్మా నించారు. ఈకార్యక్రమంలో సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచంద్రయ్య , టీఎస్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్దనాచారి, మండల భాధ్యులు గోవర్ధన్, ప్రభాకర్‌లు సభ్యులు మంగు, మురళీకృష్ణ దేవులా, నెహ్రూ, శ్రీశైలం, మంగు, మంగిలాల్‌లు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్
వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అక్టోబర్ 1న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ వికలాంగులకు పిలుపునిచ్చాడు. శనివారం రోజున ఎన్‌పీఆర్‌డీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎన్‌పీఆర్‌డీ కార్యాలయంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ హాజరై మాట్లాడారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా స్థానిక సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 1వ తేదీన వికలాంగుల చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అర్వయ వెంకట్, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. కావున ఈకలెక్టరేట్ కార్యక్రమాన్ని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో గౌరమ్మ ఉపేందర్, అప్పల భిక్ష, మాదాసు నరేష్, యాకయ్య ఎల్లయ్య, రాజు బాలు యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం గ్రామంలో సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేయాలని, అందరం కలిసికట్టుగా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, లింగాల నేతాజీ, జన్ను కట్టయ్య ఇనుముల కర్ణాకర్, ఆరిద్రపు కుమారస్వామి, పోతుల రవి, మందుల కృష్ణమూర్తి, లాకావత్ బాలు నాయక్, కుమ్మగిరి మంజుల, భోగం రమాదేవి, సామల శ్రీనివాస్, కొనకటి మహేందర్, కొడారి నాగేంద్రబాబు, కదారి అజయ్, కాసు సతీష్, వేల్పుగొండ ఏలియా, సంఘ రమేష్, బానోతు రవి, కొనకటి యాకన్న సింగిరెడ్డి వెంకటరెడ్డి, కుసుమ సాంబమూర్తి, సింగిరెడ్డి కృష్ణ, కొనకటి ఐలయ్య, కుక్కమూడి సురేష్, దేవానందం, వంతడుపుల సమ్మయ్యలు పాల్గొన్నారు.

రైతులు ఎరువుల విషయంలో ఆందోళన చెందవద్దు
వ్యవసాయాధికారి అజ్మీరా శ్రీనివాస్



నవతెలంగాణ-గార్ల:
రైతులకు ఎరువులు సరిపడా ఉన్నాయని రైతులు ఎవరు ఎరువుల కోసం ఆందోళన చెందవద్దని మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఉన్న సొసైటీ గోడౌన్, షాప్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్‌ను, రిజిష్టర్‌లను, ఈపాస్ మెషిన్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులకు ఎరువులు ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, సంబంధించిన బిల్లుపై రైతు సంతకం ఉండాలని, రిజిష్టర్‌లోని స్టాక్స్, గోడౌన్ స్టాక్స్ ఈ-పాస్ మెషిన్ బ్యాలన్స్‌కు సరిపోవాలని, ఎరువులు అమ్మకంలో నిబంధనలు పాటించాలని, స్టాక్ రిపోర్ట్ ప్రతి రోజు మండల వ్యవసాయ అధికారికి పంపించాలని సూచించారు. అవసరాలకు మించి రసాయన ఎరువులు వాడవద్దని, వ్యవసాయ అధికారులు సలహాల సిఫారసు మేరకే వినియోగించాలని తెలిపారు. ఎరువుల వ్యాపారులు ఎరువుల లైసెన్స్‌లో ఓ ఫారం పొందు పరచిన ఎరువులను మాత్రమే అమ్మకాలు జరపాలని, నాణ్యమైన ఎరువులను, అనుమతి కలిగిన వాటిని మాత్రమే రైతులకు ఇవ్వాలని లేని ఎడల సంబంధిత వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ తనిఖీ లో ఎఈవో రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం:తుడుం దెబ్బ

నవతెలంగాణ-కొత్తగూడ
తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ పరిధిలో దామర వాయి అటవీ ప్రాంతంలో అర్థ రాత్రి భారీ యంత్రాల సహాయంతో అక్రమంగా చెట్లను ఓనర్ సూరజ్ రెడ్డి అతని అనుచరులు అడవిని ధ్వంసం చేస్తున్నారనే సమాచారం రావడంతో విధి నిర్వహణలో అక్కడి కి వెళ్లి అడ్డుకోబోయిన సోలం శరత్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అనే ఆదివాసీ ఉద్యోగిపై ఇనుప రాడ్‌తో విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తీవ్రంగా ఖండిస్తుంది. దాడి ఘటనపై మండల అధ్యక్షులు పూనెం సందీప్ మాట్లాడుతూ దాడి కి పాల్పడిన గన్ను సూరజ్ రెడ్డి అతని అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విధి నిర్వహణలో దుండగులు చేత జరిగిన దాడిలో గాయపడిన సోలం శరత్ కి ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-చిన్నగూడూరు
చిన్న గూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో తాగునీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్ విమర్శించారు. శనివారం బాలవికాస వాటర్ ప్లాంట్ దగ్గర వారు మాట్లాడుతూ తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున గత రెండు నెలల నుంచి నీటి సమస్య ఉన్నా గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన స్పందించకపోవడం, వాటర్ ప్లాంట్ పరికరాలను బాగు చేయించకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీపీఐ(ఎం) కార్యదర్శి సుధాకర్, వెంకన్న, మర్రి వెంకన్న, వీరమల్లు, రాములు, శ్రీను, తిరుపతయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-గార్ల:
గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సీ బాలుర వసతి గృహం, ఎంపీపీఎస్ పాఠశాల అంగన్ వాడీ కేంద్రం, పల్లె దవాఖాన, ముల్కనూరు లోని జడ్పీ స్కూల్, అంగన్ వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగాంగా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి మందులు అందించి, ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలకు షెడ్యూల్ ప్రకారం పౌష్టికాహారం అందించాలని చెప్పారు. వసతి గృహాలలో మెనూ ప్రకారం బ్రేక్‌ఫాస్ట్, భోజనం అందించాలని సంబంధిత వార్డెన్ లు, ప్రిన్సిపాల్‌లు నిత్యం పిల్లలను గమనిస్తూ వైద్య ఆరోగ్య శాఖచే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం, తాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలన్నారు. మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లోని తరగతి, వంట గదులను, డైనింగ్ హాల్, తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో వైద్యం, విద్య, ఆరోగ్యం, సానిటేషన్ లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్క ప్రణాళికతో అన్ని చర్యలతో ముందుకు వెళున్నామని, ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత వైద్య సిబ్బంది, స్త్రీ సంక్షేమ శాఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి..

సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాంనాయక్‌లకు కి వమోమోరాడం అందజేత



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 గజాల నివాసస్థలం గౌరవ వేతనం, స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించడం, అమరులైన ఉద్యమ కారుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం పరిహారం, అర్హులైన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం తదితర హామీల అమలుకోసమై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల కమిటీ సెక్రెటేరియట్‌లో కలిసి మెమొరాండం అందజేశారు. వేంనరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి, ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో మహబూబాబాద్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసిన ఉద్యమకారుడు, కళాకారుడు తరాల సంపత్‌ను సన్మానించారు. వేం నరేందర్ రెడ్డి స్పందనతో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చాగంటి కిషన్, గౌరవ అధ్యక్షులు మాంకల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్, గుగులోత్ దస్రు నాయక్, కన్నె యాకయ్య, జాటోత్ హరీష్ నాయక్, గంధసిరి సోమన్న, దార్ల రామ్మూర్తి, దండు శ్రీను, బండారు గోపి, పింగిళి శ్రీనివాస్, మహ్మద్ అంకూస్, జనిగెల పరమేశ్వర్, బాల్ మోహన్, నాయిని స్వామి, ఏల్పుగొండ మధుకర్, అమరాజు శ్రీనివాస్, ఒర్రె యాకన్న, సోమారపు వెంకటయ్య, వేం నరసింహారెడ్డి, గుగులోత్ నరేష్, మాలోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100కు వెంటనే స్పందించాలి



తొర్రూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-తొర్రూరు
డయల్ 100 ఫోన్ రాగానే వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తొర్రూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం అధికారులు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కా రానికి కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రుర్ సీఐ జగదీష్, ఎస్సైలు ఉపేందర్, రామ్ జీ, ట్రైయిని ఎస్సై కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వివోఏల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి
మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్

నవతెలంగాణ- దంతాలపల్లి
మండల కేంద్రంలోని 30 మంది ఐకెపి వివోఏలు గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో మహిళల అభివృద్ధే ధ్యయంగా పనిచేస్తున్న గ్రామస్థాయి చిరు ఉద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని విలేజ్ అర్గనైజేషన్ అసిస్టెంట్ మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి చాలి చాలనీ వేతనాలతో మహిళ సంఘాల బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తున్న వివోఏలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

విద్యుదాఘాతంలో కాడెద్దులు మృతి

నవతెలంగాణ -మరిపెడ
విద్యుదాఘాతంలో కాడెద్దులు మతి చెందిన సంఘటన మరిపెడ మండలం మూలమర్రితండా గ్రామ పంచాయతీ శివారు వ్యవసాయ క్షేత్రంలో శనివారం చోటు చేసుకుంది. బాధిత కౌలు రైతు భూక్య బిచ్చ కథనం ప్రకారం మూల మర్రితండాకు చెందిన కౌలు రైతు భూక్య బిచ్చ వ్యవసాయ పనుల నిమిత్తం తన కాడెద్దులను తొలుకుని వెళుతున్నాడు. ఈక్రమంలో వ్యవసాయ క్షేత్రాల డొంకదారికి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ తీగకు ఎద్దులు తగిలాయి. దీంతో విద్యుత్ షాక్‌కు గురైన కాడెద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన కాడెద్దుల విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని, వ్యవసాయం చేసే అదును సమయంలో ఎద్దులను కోల్పోవడం తమకు చేయి విరిగినంతా పనైందని కౌలు రైతు దంపతులు బిచ్చ, లింగమ్మలు బోరున విలపించారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కౌలు రైతు దంపతులు వేడుకున్నారు.

దోపిడీ దొంగల హల్చల్..
రూ.35 వేల నగదు అపహరణ

నవతెలంగాణ-చిన్నగూడూరు
చిన్నగూడూరు మండల కేంద్రంలోని శుక్రవారం రాత్రి గౌడ బజార్‌లో సుదాగాని వెంకటయ్య ఇంట్లో దోపిడి దొంగలు ప్రవేశించి రూ.35000 నగదును దొంగి లించినట్లు బాధితులు వెంకటయ్య బోరుమన్నాడు. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న క్రమంలో పక్క వ్యూహంతో దోపిడి చేసినట్లు తెలుస్తుంది. స్థానిక ఎస్సై ఝూన్సీ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇదివరకు మండల కేంద్రంలో ప్రతి బజార్‌లో లో సీసీ కెమెరాలు ఏర్పాటు ఉండేవి. నిఘా నియంత్రణ లేకపోవడం వల్లనే మళ్ళీ దోపిడి దొంగలు హల్చల్ చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

వార్డు ఆఫీసర్లను రెవెన్యూలోకి తీసుకోవాలి..
వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మరిపెడ
మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని మళ్లీ రెవెన్యూలోకి తీసుకోవాలని వార్డు ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు కోరారు. శనివారం మరిపెడ తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మా మాతృ సంస్థ అయినా రెవెన్యూలో పని చేస్తున్న మమ్ములను మళ్ళీ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు మంగీలాల్, ప్రభాకర్, శ్రీకాంత్, అనిల్, జోత్స్న, రవి, తదితరులు ఉన్నారు.

తుది ఓటరు జాబితా ప్రదర్శన



నవతెలంగాణ-నెల్లికుదురు
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన తుది ఓటర్ లిస్టు జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీవో బాలరాజు ఎంపీఓ పద్మ తెలిపారు. శనివారం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన తుది ఓటర్ లిస్టును అన్ని గ్రామ పంచా యతీలలో ప్రదర్శించి అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ప్రదర్శించినట్లు తెలిపారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు





నవతెలంగాణ-మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లా కేంద్రం హనుమంతరావు నగర్ కాలనీలో గుర్రం జాషువా 129వ జయంతిని చాగంటి భాగ్యమ్మ .అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. ఆధునిక తెలుగు పద్య కవిత్వాన్ని మరో మలుపు తిప్పిన మహాకవి గుర్రం జాషువా అని అన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్, మచ్చ వెంకన్న చాగంటి భాగ్యమ్మ జక్కుల స్వరూప, కవిత, దుర్గమ్మ, గాడిపెల్లి శ్యామ్, రేణుక, కందుల చిన్న, వెంకన్న, శంకర్, కోట నాగమణి, బొల్లంపల్లి, లక్ష్మీ, తుడుంబాబు, గొల్లంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:
నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అన్నారు. జాషువా 129 జయంతి సందర్భంగా శనివారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శనిగపురం ఉన్నత పాఠశాల యందు కవి కోకిల గుర్రం జాషువా 129 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు, గూగులోత్ దేవ్‌సింగ్, సిద్దయ్య, సునీత, శనిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి శ్రీధర్, చాత్ర ఉపాధ్యాయులు కావ్య, సౌజన్య, పరిమళ, విజయ్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



టీజీఎస్-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళులు

నవతెలంగాణ-మహబూబాబాద్
విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శాంతికుమార్ సూర్యప్రకాష్ కోరారు. తెలంగాణ గిరిజన సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక పెరుమాండ్ల జగన్నాథ్ భవనంలో స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం సంఘం జిల్లా నాయకులు శాంతి కుమార్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. సుదీర్ఘంగా రెండు వందల సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సతీష్, ప్రవీణ్, వినయ్, కేలోత్, సాన్విత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం రూరల్:
కేసముద్రం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల గ్రామంలో దేశ స్వాతంత్రం కోసం అతిపిన్న వయసులోనే ఉరికంభాన్ని ముద్దాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా, భగత్ సింగ్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ఉపాధ్యాయులు పూలమాలవేసినివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఆర్.ఏకాంబ్రం, తండా సదానందం, ఎం.ఏకాంబ్రం, రాగి భిక్షపతి, వేముల నాగేందర్, బి.బాలశౌరెడ్డి, వి.రాజేంద్ర చారి, కె.రాములు, ఎం.శ్రీనివాస్, కె.పార్వతి, ఎండి జుబేర్‌అలీ, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, వి.రాము, ఎ.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎంఈఓ బైరి సరళ

నవతెలంగాణ-చెన్నారావుపేట



విద్యారంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల విద్యాధికారి సరళ అన్నారు. మండల నూతన విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన జల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళను ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని ఎంఆర్సి భవనంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

విజ్ఞాన విహార యాత్రలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-పర్వతగిరి



విజ్ఞాన విహార యాత్రలు మానసిక ఉల్లాసం ఉత్సాహం కలిగిస్తాయని మండలంలోని చింత నెక్కొండకు చెందిన శ్రీ కంటమహేశ్వరగౌడ పరపతి సంఘ సభ్యులు శనివారం గ్రామం నుండి శ్రీశైలం, మహానంది, యాగంటి, బనగానపల్లె, జోగులాంబ వంటి పుణ్యక్షేత్రలు దర్శనం కోసం సుమారుగా 40మంది గౌడ కులస్తులు వెళ్లారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బీసీ కాలనీకి చెందిన చిరుత అనిల్ ఇటీవల అకాల మరణం చెందాడు. అతని తోటి మిత్రులు సహాయంగా అతని కుటుంబానికి రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు ఉప్పరి వెంకటేశ్వర్లు, అన్నెబోయిన అనిల్, కొత్తపెల్లి క్రిష్ణ, అన్నెబోయిన సునీల్, సయ్యద్ పాషా, గడ్డం రాజు, కొత్తపెల్లి రాజు, ఉప్పరి అఖిల్, గంప రాజు, గంప కిరణ్, అలేటి వెంకటేశ్వర్లు, పెండ్యాల పూర్ణ, మొర్రి సంతోష్, షేక్ ఖాజా పాషా, షేక్ ఆంజత్ పాషా, డ్యాగలఅశోక్, అంగిరవికల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ కాశిబుగ్గ

ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ నుండి హనుమాన్ టెంపుల్ మీదుగా తూర్పు కోటకు వెళ్లే రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంసిపిఐ (యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ డిమాండ్ చేశారు. శనివారం ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ధర్నా నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నర్రా ప్రతాప్ మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం పాత రోడ్డును పూర్తిగా తీసివేసి కొత్త రోడ్డు వేస్తామని చెప్పి కంకర వేసి మిగతా పనులు పూర్తి చేయకుండా ఉండడంవల్ల ప్రజలు వాహనాదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంసీపీఐ యు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నాయకులు నగేష్, మల్లికార్జున్, రవి, ఐలయ్య, నర్సయ్య, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు చెట్లే మూలాధారం

నవతెలంగాణ- నెక్కొండ

కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు పాటుపడుతూ మొక్కలు విరివిగా నాటుతూ సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని చిన్నకొర్పోల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ర సమ్మయ్య అన్నారు.



భగత్‌సింగ్ జయంతి సందర్భంగా చిన్న కొర్పోల్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్, జీవ వైవిధ్య మహానంది జాతీయ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో మర్రి మొక్క నాటారు. వన ప్రేమికుడిగా మొక్కలు నాటించి, సంరక్షణ బాధ్యతలు మహా అద్భుతమని, వన ప్రేమికుడు సమ్మయ్య సామాజిక సేవను అభినందించారు. అనంతరం భగత్‌సింగ్ జయంతి సందర్భంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోత్ ఈర్యనాయక్, బానోత్ రాజు నాయక్, అంగన్వాడీ టీచర్ కష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో శనివారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జిల్లా అధ్యక్షులు గోవిందరావు హాజరై కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా మహంకాళి రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా బోలుగొడ్డు శ్రీధర్, ఉపాధ్యక్షులు పోశాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షురాలుగా టి. శాంతి కిరణ్, జిల్లా కౌన్సిలర్ గాదే ఎల్లరాజు, కల్లూరి సుభాషిణి, కార్యదర్శులుగా జి.స్వామి, గుగులోతు కిషన్, శ్రీరాముల విజయకుమార్, ఆడిట్ కన్వీనర్‌గా సలుగు రవీందర్, ఆడిట్ సభ్యులుగా టి రఘు, సాయిరామ్‌కుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కిషన్, చంద్రశేఖర్, రఘు, సాయికిరణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో జీపీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీలో వాటర్మెన్‌గా పని చేస్తున్న కార్మికుడు కురెల్లి సోమయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దహన ఖర్చుల నిమిత్తం గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి సదానందం రూ.10వేలు అందజేశారు. కార్మికుడి మృతికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సంతాపం ప్రకటించారు. పతాపం తెలిపిన వారిలో యూనియన్ మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మేరుగు మదార్, గుజ్జునూరి రాజు, కందిక ప్రవీణ్, సింగారపు యాకయ్య, కనకం కృష్ణ, మాదారపు రాజు, బస్కే శ్రీను, సైసు, పున్నం సింగారపు కరుణాకర్ లు సంతాపం ప్రకటించారు.

మహిళల హామీలను అమలు చేయాలి

ఏఐఎఫ్ డీడబ్ల్యు సహాయ కార్యదర్శి రాగసుధ

నవతెలంగాణ కాశిబుగ్గ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయా లని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్ డిడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎఫ్ డిడబ్ల్యు కార్య కర్తల సమావేశం ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాగసుధ మాట్లాడుతూ మహిళలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 30న వరంగల్ అబ్బనికుంట రైతుభవన్‌లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో కనకం సంధ్య, మాస్ సావిత్రి, వనిత పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన నాంపల్లి ఉపేంద్ర ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. ఉపేంద్ర కుమారుడు రమేష్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రడం భరత్ పరా మర్శించి వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అంద జేశారు. ఈ రాంపురం మాజీ సర్పంచ్ గోపి వీరితో తాబేటి వెంకటేశ్వర్లు, సుధాకర్, రాజు తదితరులు ఉన్నారు.

భగత్‌సింగ్ 117వ జయంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శివనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, నాయకులు అభిరామ్, రాకేష్, ప్రశాంత్, పరమేష్, రాకేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముల్లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం లను భద్రపరిచిన గోదాములను శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ పార్టీల నాయకుల సమక్షంలో తనిఖీ చేశారు.ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఈవీ ఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములకు సంబంధించిన రికార్డులను కట్టుదిట్టమైన భద్రత చర్యలు సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు.

బల్దియా ఆదాయ పెంపుపై శ్రద్ధ వహించాలి

కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



రెవెన్యూ అధికారులు ఆదాయ పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో భువన్ ఆప్‌లో సర్వే డేటా నమోదు పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించేందుకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ఐల వారీగా కేటా యించిన డివిజన్‌ల ప్రాతిపదికన భువన్ యాప్‌లో నమోదు చేసిన అసెస్మెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ లో బల్దియా పరిధిలో ఉన్న 66 డివిజన్ల అసెస్మెంట్‌ల సమాచారం నమో దు చేశామని, సమాచారానికి భువన్ అప్ లో నమోదు చేసిన సమాచారం తో సరిపోల్చుకొని చూడాలని ఆర్ఐలకు సూచించారు. రెవెన్యూ ఆదాయం పెంపుపై ఆర్ఐలు దష్టి సారించాలని నమోదిత అసెస్మెంట్‌ల సమాచారాన్ని ఆర్ఐలు ర్యాండంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, తనిఖీ చేసి సిజీజీతో పాటు భువన్ ఆప్‌లో కచ్చితంగా నమోదు జరిగిందో లేదో పరిశీలించాలన్నారు. అనంతరం నవీకరణ ప్రోఫార్మా లో అసెస్మెంట్ సమాచార నమోదు తీరును అధికారులు ఆర్ఐలకు దశ్య మాధ్యమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సీహెచ్ రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు కష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్వో యూసిఫోద్దీన్, శ్రీనివాస్, షహజాదీ పాల్గొన్నారు.

పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించాలి

నవతెలంగా-పర్వతగిరి



వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యం కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి రామ్‌రెడ్డి సూచించారు.మండలంలోని అనంతారం, శ్రీనగర్, మల్యాతండా, గూగులోతుతండా, జమాలపురం, నారాయణపురం, దూపతండా గ్రామాలు పరిశీలించారు. అనంతరం అన్ని గ్రామాల్లో పంచాయతీ రికార్డులు, డంపింగ్‌యార్డు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకతి వనాలు , నర్సరీ , పారిశుధ్యం పనులు, తెలంగాణ క్రీడా ప్రాంగణం , ప్లాంటేషన్ తదితర పనులు పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు, పంచాయతీ కార్యద ర్శులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దివ్య, ప్రియాంక, రాజు, అరుణ, శ్వేత, సుమలత, సురేష్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కషి చేయాలని ఎంపీడీఓ వెంకటరమణ కోరారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు, గ్రామ ప్రజలకు స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బందం చే వైద్య పరీక్షలు చేయించి వారిని సన్మానించారు.గ్రామ మహిళా సమాఖ్య సభ్యులచే మానవహారం, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ధనలక్ష్మి, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి ఎస్కే.హుస్సేన్ పాల్గొన్నారు. పర్వతగిరి మండల కేంద్రలంఓ పంచాయతీ కార్యదర్శి రఘు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కర్ణాకర్, ఏఎన్ఎం హేమలత, ఆశావర్కర్లు స్వప్న, మమత, శోభ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రష్ సెంటర్ల ఏర్పాటుపై కలెక్టర్‌ను కలిసిన జాయింట్ డైరెక్టర్

ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి ప్రణాళికల సిద్ధం

నవతెలంగాణ-ములుగు



జిల్లా వ్యాప్తంగా 30క్రష్ సెంటర్లను ఏర్పాటు చేసి సేవల అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్టు మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వరరావు తెలిపారు. శనివారం మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయం నుండి అక్కేశ్వరరావు జాయింట్ డైరెక్టర్ (స్కీమ్స్), వారి బృందం జిల్లాలో క్రష్ సెంటర్లను ఏర్పాటు చేయడం గురించి సౌకర్యాలు, వసతులు, అనుకూలమైన పరిస్థితుల గురించి చర్చించడానికి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వరరావు మాట్లాడుతూ మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో జిల్లావ్యాప్తంగా 30 క్రష్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగా ప్రస్తుతం ఆరు క్రష్ సెంటర్లను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని, ఈ సందర్భంగా కలెక్టర్‌కి వివరించారు.మహిళలకు పిల్లలకు దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలు కలిగిన అందరికీ అత్యవసర సర్వీసులు ఇతర సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సిబ్బంది మానవతా దక్పథంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ స్కీమ్స్ డైరెక్టరేట్ సిడిపిఓ శ్వేత, జిల్లా సంక్షేమ అధికారి కే శిరీష, తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఏటూరు నాగారం సిడిపిఓ ప్రేమలత, వెంకటాపురం సిడిపిఓ ముత్తమ్మ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జయ ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మండల సమాఖ్య అభివృద్ధి కోసం కృషి చేయాలి

చెన్నారావుపేట ఎంపీడీవో నల్లా శ్రీవాణి

ఆశాజ్యోతి మండల సమాఖ్య

14వ వార్షిక మహాసభ

నవతెలంగాణ-చెన్నారావుపేట



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య 14వ వార్షిక మహాసభను సమైక్య అధ్యక్షురాలు కడుదూరి హైమ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వార్షిక మహాసభను నిర్వహించగా మండలంలోని మహిళా సభ్యుల ఆధ్వర్యంలో వార్షిక జమ పద్దులను కార్యదర్శి మమత చదివి వినిపించారు. కోశాధికారి ముంజ లక్ష్మి ఆదాయ, వ్యయాలను వివరించారు. ఈ ఏడాది మొత్తం టర్నోవర్ రూ.49లక్షల33వేల లావాదేవీలు నిర్వహించామని, మిగులు ఆదాయం రూ.3 లక్షల 88 వేల 822వచ్చినట్టు ఉపాధ్యక్షురాలు సుజాత తెలిపారు. ఎంపీడీవో నల్ల శ్రీవాణి మాట్లాడుతూ ఎవరి వద్ద ఉన్న రూపాయి వారి దగ్గరనే ఉంటే రూపాయిగానే మిగిలిపోయేదని, అందరూ కలిస్తేనే మీ మాటకు విలువ మీ డబ్బుకు విలువ పెరిగిందన్నారు. బ్యాంకు రుణాల ద్వారానే రూ.50కోట్లను సాధించి మంచి ప్రగతిని సాధించా రని మహిళలకు అప్పును ఇస్తూ నామ మాత్రపు వడ్డీతో ఆదాయాలతో ఆదర్శంగా ముందుకు పోతు న్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడి సూపర్ వైజర్లు రాధ, పారిజాతం, సీసీలు కట్టయ్య, మంజుల సుజాత, శ్రీలత, సమైక్య సిబ్బంది రజిత, ఉమ, మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు పాటు పడాలి

నవతెలంగాణ-మంగపేట



మొక్కలను నాటుతూ వక్షాలను పెంచి పోషించు కుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మంగపేట పంచాయతీ కార్యదర్శి సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజినీశేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ వీరేందర్ అధ్యాపకులు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే రజిత ఏం సంతోష్‌కుమార్, రవీంద్రనాయక్, అనిల్‌కుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్, చిరంజీవి పాల్గొన్నారు.

ఏటూరునాగారం (ఐటీడీఏ) :

ప్రజలు, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మనం వెల్ఫేర్ సొసైటీ వారి సహకార ఆధ్వర్యంలో 'స్వచ్ఛతాహి సేవా' వారోత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నవీన్ స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్, కవి గుర్రం జాషువాల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటయ్య, మనం వెల్ఫేర్ బాధ్యులు చౌళం శ్రీనివాస్, జ్యోతి, ఫాతిమా పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం..ప్రాణదానంతో సమానం

ఇన్చార్జి తహశీల్దార్ నాగమల్లేశ్వర్ రావు

నవతెలంగాణ-మంగపేట



రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేసినట్లేనని ఇన్‌చార్జి తహశీల్దార్ నాగమళ్ళేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని కమలాపురం జెడ్పీ పాఠశాలలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్, జన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి తహసిల్దార్ నాగ మల్లేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసి ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వాల యూత్ ఇచ్చిన పిలుపు మేరకు స్పందించిన మండల యువత అధిక సంఖ్యలో ఈ శిబిరానికి హాజరై రక్తదానం చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రాణాపాయ స్థితిలో రక్తం అందక ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారని, అలాంటి వారి ప్రాణాలను కాపాడాలని సంకల్పంతో జ్వాల యూత్ చేపట్టిన ఈ రక్తదాన శిబిరం విలువ కట్టలేనిదని అభినందించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు వెంకటస్వామి జ్వాల యూత్ ప్రధాన కార్యదర్శి జనవిజ్ఞాన వేదిక హెల్త్ కన్వీనర్ రాకేష్, చెకుముకి కన్వీనర్ నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండల కేంద్రానికి చెందిన మేకల దాసు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలకాలంలో మరణించారు.ఆ విషయాన్ని తెలుసుకున్న సామాజికవేత్త, కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాల కిషోర్‌రెడ్డి మండల నాయకులు వీరగోని రాజుకుమార్ చేతులమీదుగా రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ మదాసీ రాంబాబు, కిష్టయ్య, భిక్షపతి, కుమారస్వామి, రాములు, కొమురయ్య, రాజేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న మాజీ ఎంపీ

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలోని సమ్మక్క- సారలమ్మ వనదేవతలను, మాజీ ఎంపీ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ శనివారం వనదేవతలను బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. పూజార్లు, ఎండో మెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో, ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు.సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు పసుపు, కుంకుమ చీర సరే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు శాలువాలు కప్పి, వనదేవతల ప్రసాదం అందించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ డిఎఫ్ఓ, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు పురుషోత్తం, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మండల అధ్యక్షులు మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, మాజీ ఎంపీపీ గొంది వాణిశ్రీ, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం

ఏటీడీఓ దేశిరాం

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)



సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలక ఘట్టమని ఐటీడీఏ ఏటీడీఓ దేశిరామ్, మాజీ జెడ్పీటీసీ వలియాబీలు తెలిపారు. మండలంలోని రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సాంఘికశాస్త్రం ఉపాధ్యా యుడు బండారి రాజమౌళి శనివారం పదవి విరమణ చేపట్టారు .ఎంఈఓ కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా దేశిరామ్ వలియాబీ పాల్గొని మాట్లాడారు. అనంతరం రాజమౌళికి ఘనంగా సన్మానం చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వర్ అహ్మద్ కోరగట్ల రవీందర్ కొయ్యడ సురేందర్ ఏళ్ల మధుసూదన్ పోదెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వెల్పుగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో గోసంగి కమ్యూనిటీ భవన శంకుస్థాపనకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, జిల్లా మహిళా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మీ-అనిల్‌కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు వేల్పు గొండ పూర్ణ చందర్, ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మీసేవ సర్వీసుల్లో సమస్యలు పరిష్కారం

ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

నవతెలంగాణ-ములుగు

హైదరాబాద్ మీసేవ స్టేట్ డేటా సెంటర్ (ఎస్డిసి) లో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మీసేవ సర్వీసుల విషయంలో కొంతవరకు జాప్యం జరిగినదని, సర్వర్ సమస్య వలన కొంత వరకు డేటా లాస్ అయిందనీ ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శనివారం తెలిపారు. ఇప్పుడు సమస్యలు పరిష్కారమయ్యాయని, ఎలాంటి సమస్య లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ డిఎమ్ విజయ్, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

30న మాదిగ సంఘాల నిరసన సభ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఈనెల 30న మాదిగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ నిర్వహించనున్నట్లు మాదిగ సంఘాల జె ఏ సి నాయకులు పిలుపునిచ్చారు.వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలోని మాదిగ నాయకులు, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల, మాదిగ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 30న నియోజకవర్గ కేంద్రంలో 500 మందితో నిరసన సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజుకు మాదిగ జాతిని విమర్శించే నైతిక హక్కు లేదని నియోజక వర్గంలో గ్రామ గ్రామాన రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం దళిత నాయకులు మిద్దెపాక రవీందర్, జన్ను రాజు,కంజర్ల రవి,వల్లందాసు కుమార్, జన్ను రాములు, తుల్లా కుమారస్వామి, జక్కి శ్రీకాంత్, శ్రీనివాస్, మహేష్, అంజయ్య, ఎల్లయ్య, వివేకానంద, సురేష్ పాల్గొన్నారు.

పాలకుల విధానంతో యువత శక్తి నిర్వీర్యం

ఏఐఎఫ్‌డివై రాష్ట్ర నిర్మాణ బాధ్యుడు రమేష్

నవతెలంగాణ కాశిబుగ్గ

దేశ అభివద్ధికి వెన్నుముక అయిన యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్డి వై రాష్ట్ర నిర్మాణ బాధ్యుడు పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్‌లో భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఏఐఎఫ్ డివై రాష్ట్రస్థాయి సమావేశానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాసి యువజన రంగాల అభివద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందించ లేదన్నారు. నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద రవి ప్రతినిధులు నీలా రవీందర్, గడ్డం నాగార్జున, మేక మోహన్ రావు, మధుసూదన్, కిరణ్, శ్రీనివాస్, హంసరెడ్డి, కుమారస్వామి, ప్రతాప్, కాశి, సావిత్రి, రాగ సుధా పాల్గొన్నారు.

నాగపూరి కుమారస్వామి కి నివాళులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహానగర పాలక సంస్థ డీఆర్ఎఫ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న నాగపురి కుమారస్వామి శుక్రవారం ఆకస్మికంగా మరణించారు. కుమారస్వామి భౌతికకాయాన్ని జేఏసీ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఎంజీఎం మార్చురి వద్ద సందర్శించి పూలమాల వేసి నివా ళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మున్సిపల్ జేఏసీ అధ్యక్షుడు బొట్ల రమేష్ ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ఓ శంకర్ లింగం, జేఏసీ కార్యదర్శి బానోత్ బాలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రపు భాస్కర్, బొక్క ఏలీయా, మున్సిపల్ ఔట్ సోర్సింగ్ డ్రైవర్‌ల సంఘం అధ్యక్షులు మేకల దేవేందర్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే సీపీఐ(ఎం) లక్ష్యం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకే సీపీఐ(ఎం) ఆరాటమని మండల ఇంచార్జ్ చుంచు విజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీ ఒకటేనని పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులకు పేద ప్రజలపై ధరల భారాలు మోపి పేద ప్రజలను నడ్డి విరుస్తున్నాడని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారెంటీల పథకాన్ని తీసుకువచ్చినని 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు రేషన్ కార్డు లింక్ పెట్టి వాటిని పేదలకు అందకుండా చేస్తున్నాడని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేకమైన విధానాలకు సిపిఎం పార్టీ భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు, అనంతరం బచ్చన్నపేట గ్రామ నూతన కార్యదర్శిగా కామ్రేడ్ కర్రె శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, తాడెం రాములు, మహంకాళి జనార్దన్, ఇంజ ఎల్లయ్య, చింత పండు కిష్టయ్య, శ్రీపతి మల్లయ్య, పరదేశి సిద్దులు, మార్త వెంకటేశం, వేముల రాణి తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ సిబ్బందికి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న 18 మంది మల్టీపర్పస్ సిబ్బందికి శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలను నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ తెలిపారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి పీహెచ్సి డాక్టర్ సాయికృష్ణతో వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ లో హంటర్ రోడ్ న్యూ శాయంపేటలో సర్వే నెంబర్ 964, 966 లో గల ప్రభుత్వ భూమిని పేదలకు ఇండ్ల స్థలాలుగా కేటాయించాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. ఈ మేరకు హనుమకొండ,కాజీపేట తహశీల్దారులకు సిపిఐ నాయకులు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కాజీపేట మండల కార్యదర్శి మునగాల బిక్షపతి, హనుమకొండ మండల కార్యదర్శి ఎష బోయిన శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లాఅధ్యక్షులు వేల్పుల సారంగపాణి, పూర్ణచం దర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మైలారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివా రం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగం గా ప్లాస్టిక్ నిషేధం పై మహిళ కు ముగ్గుల పోటీలను నిర్వహిం చారు. అంగన్వాడీ టీచర్లు, ఏ ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొని రంగురంగులతో ముగ్గు లు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ కల్వల సత్యనారా యణ పాల్గొన్నారు. ప్రథమ బహుమతి జ్యోతి, ద్వితీయ బహుమతి రోజారా ణిలను ఎంపిక చేయగా, అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శి గండె రాజేందర్, మహిళలు పాల్గొన్నారు.

వైద్యం వికటించి పసిబాలుడు మృతి

ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన

నవతెలంగాణ-పరకాల



పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం వికటించి రెండు రోజుల బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు,, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగపూర్ గ్రామానికి చెందిన బొజ్జ శైలజ- శ్రీధర్ దంపతులు తన తల్లిగారి ఊరైన నడికూడ మండలం వరికోల్ గ్రామానికి డెలివరీ కోసం రాగ గత రెండు రోజుల క్రితం పరకాల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురావడంతో మొదటి కానుపుగా బాబు పుట్టడంతో శైలజ తల్లిదండ్రులు రెండు రోజుల పసిబాబు ను చెకప్ కోసం పట్టణంలోని మరో ప్రైవేట్ పిల్లల ఆసుపత్రి కి తీసుకురాగా స్థానిక వైద్యులు పరిశీలించి టీకా వేయడంతో కొంత సమయానికి రెండు రోజుల పసిబాబు కదలిక లేకపోవడంతో వెంటనే స్థానిక వైద్యునికి చూపించగా వారు పరిశీలించి మృతి చెందినట్లు తెలపడంతో ఒక్కసారిగా ఆసుపత్రి దద్దరిల్లింది అని తెలిపారు. దీంతో ఏం జరిగిందో అనే అయోమయంలో చుట్టుపక్కల ఉన్న స్థానికులు హాస్పిటల్ కి చేరడంతో బంధువుల రోదనలు మిన్నంటగా ఆసుపత్రి పై ఆందోళన చేపట్టారు. ఈ విషయమై స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎలాంటి గొడవ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ఇరువురిని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం. వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థులు కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టాలి : నాయిని



నవతెలంగాణ-నయీంనగర్

విద్యార్థులు కొత్తదనంతో ఆలోచించి నూతన ఆ విష్కరణలపై దృష్టి సారించాలని వరంగల్ పశ్చి మ ఎమ్మెల్యే నాయిని రాజేంద ర్రెడ్డి అన్నారు. హన్మ కొండ వడ్డేపల్లిలోని పింగిలి జూని యర్ కాలేజీలో ఏర్పాటు చేసి న ప్రెషర్స్డే కార్యక్ర మంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ కొత్త విద్యార్థు లకు ఆప్యా యంగా స్వాగ తం పలక డమే ఈ పార్టీ ప్రధాన ల క్ష్యం. ఇలాంటి పార్టీలు విద్యా ర్థుల్లో ఆత్మవి శ్వాసాన్ని నింపివారి సృజనాత్మకతను పెంపొంది స్తాయి. మానవత్వంతో కూడిన ప్రవర్తనతో పాటు వి నయ విధేయతలు, విశ్వాస పూర్ణమైన నడవడికను అలవర చుకోవాలని, ఉన్నతస్థాయిలో ఆలోచనలు ఉండాల ని, ఎక్కడ ఉన్న తల్లి దండ్రులను గురువు లను మ రవరాదని అన్నారు.

ఫ్రెషర్స్ డే అనేది జూ నియర్లు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక. సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలగాలని. మన కళాశాల నిబంధనల ను పాటి స్తూ, క్రమశిక్షణతో, ఉన్నతమయిన విద్యాబుద్ధులు నేర్చుకోని మనమందరం జీవితంలో ఉన్నత శిఖ రాలు అధిరోహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ.నాగ రాజు, డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి స్సుధాకర్, ఏ. పున్నంచందర్, తాళ్లపల్లి మేరీ, మండల సమ్మయ్య, మొహమ్మద్ ముస్తాక్ నేహల్ పాల్గొన్నారు.

రేషనలైజేషన్ జీవో 25 వెంటనే సవరించాలి

- కలెక్టరేట్ ఎదుట యూఎస్పీసి నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-సుబేదారి



ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టి.లింగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ స భ్యులు లింగారెడ్డి మాట్లాడుతూ 2021 ఆగస్టులో ఇచ్చిన జీవో నెంబర్ 25 ను అప్పుడు వచ్చిన వ్యతిరేకత దృష్ట్యా వెనక్కి తీసుకొని తిరిగి నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఇప్పుడు అదే జీవోను అమలు చేయాలని కోరుతూ ప్రభు త్వ ఒక మెమో విడుదల చేయడం అన్యాయమని దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలను నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యులు సోమశే ఖర్, రావుల రమేష్ మాట్లాడుతూ బదిలీ కాబడి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని సర్దుబాటు కంటే ముందే అట్టి ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం తెలుగు మీ డియం వేర్వేరుగా గుర్తించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో విద్యా సంఘాల పోరాట కమిటీ హనుమకొండ జిల్లా బాధ్యులు పెండెంరాజు, సత్యనారాయణ కట్కూరి శ్రీనివాస్, జి ఉప్పలయ్య బి ఆంజినీదేవి,సుమ,ఎం.రాజ్ కుమార్ రాజయ్య సమ్మిరెడ్డి, కిరణ్ కుమార్ కె మోజెస్.,శ్రీనివాస్,గోవర్ధన్ ,శ్రీనాథ్, అజయ్, సిఎస్ఆర్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు

భగత్‌సింగ్ పోరాటస్ఫూర్తి నేటితరానికి ఆదర్శం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నేటి తరం యువత విద్యార్థులు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కేయూ లెక్చరర్ ఆకుతోట శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం యూనివర్సిటీలోని పరిపాలన శాస్త్ర భవనంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ ఆకుతోట శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర్యం కోసం తన చిన్న వయసులోనే ప్రా ణాలు అర్పించిన గొప్ప వ్యక్తి భగత్‌సింగ్ అని అన్నారు. మా దేహం ముక్కలు ఈ దేశాన్ని కానివ్వం అనే నినాదంతో స్వాతంత్ర పోరాట స మయంలో విద్యార్థుల్లో యువతల్లో చైతన్యం నింపిన మహనీయుడు భగత్ సింగ్ అని అన్నారు. పోరాట ఫలితం గానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ మీద పొగ బాంబు వేసి బ్రిటిష్ వారిని గడగడలాడించిన మహావీరుడు భగత్ సింగ్ అన్నారు. నేటి తరం యువత విద్యార్థులు వారి పోరాట స్ఫూర్తిని ముందు తీసుకొని నడవాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షురాలు పరిమళ ప్రతిమ స్వాతి,రావళిక సాయి తేజ సాయికుమార్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ సభ్యత్వ నమోదు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బండెల సత్తెమ్మ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం కాళేశ్వరం గ్రామంలో శుక్రవారం రాత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రారంబించారు. ఈ సందర్భంగా సత్యమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న, ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం, ఆరుగ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మహిళలు అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, మహదేవ్‌పూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడి లక్ష్మి, ప్రచారకమిటీ అధ్యక్షులు షకీల్, మహిళా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్‌లు వాటర్ బాటిల్స్ అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం

కాటారం మండలంలోని గంగారం గ్రామ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినిలకు బ్యాగ్స్, షూస్, వాటర్ బాటిల్స్, గ్యాస్ స్టవ్ పొయ్యిని మాజీ సర్పంచ్ తెప్పల దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జునరావులు శనివారం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మండల కోశాధికారి నీలారపు సమ్మయ్య, నీలారపు రాజు, గంగారం యూత్ అధ్యక్షులు రాకేష్, ఉపాధ్యక్షులు ఉడుత తిరుపతి, మాజీ సర్పంచ్‌లు అందె సత్యనారాయణ ,బండారి శ్రీధర్, కాల్వ రాజయ్య, ఆకుదరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగంటి తిరుపతి, బండం రాజిరెడ్డి గద్దెల రమేష్ జిల్లెల మహేష్, మొగిలి రాజ్‌కుమార్, పూసల శశికాంత్, తాటిపాముల రాజబాబు, సంతోషం శ్రీనివాస్ , గద్దల మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మహాదేవ్‌పూర్ మండల అంగన్‌వాడీ పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని శనివారం పలుగుల అంగన్‌వాడీ కేంద్రాల్లో సిడిపిఓ రాధిక, సూపర్‌వైజర్‌నాగరాణి ఆదేశాల మేరకు అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ. సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉమామహేశ్వరి, శైలజ, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

దేశ సేవలో విద్యార్థులు ముందుండాలి

నవతెలంగాణ-చిట్యాల:

దేశ సేవలో విద్యార్థులు ముందుండాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఎయిర్ ఫోర్స్ అఫీషియల్ కార్పొరల్ ఎన్.సందీప్‌లు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఎయిర్ ఫోర్స్ అఫీషియల్ కార్పోరల్ ఎన్.సందీప్ అగ్ని వీర్ వాయు భారత వాయు సేన స్కీమ్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిర్ ఫోర్స్ అధికారి గేమ్స్ ఎన్.సందీప్ మాట్లాడుతూ నేషనల్ డిఫెన్స్ అకాడమీ గురించి అగ్ని వీర్ వాయు సేనలో చేరుట గురించిన అంశాలను అర్హతలను ఎంపిక పద్ధతిని వివరించారు. విద్యార్థులకు భారత ప్రభుత్వం చేపట్టే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు శిక్షణ కార్యక్రమంలో ఇచ్చిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.యుగేందర్ లెక్చరర్లు నాన్ టీచింగ్, స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

కళా ఉత్సవం మండల స్థాయి విజేతలు వీరే..

నవతెలంగాణ-చిట్యాల:



చిట్యాల మండల స్థాయి కళా ఉత్సవం పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చేశారని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు. మండల స్థాయి కళా ఉత్సవ పాటల పోటీలోసాంఘిక సంక్షేమ బాలికల వెలుగు పాఠశాల ప్రథమ స్థానం. చల్లగరిగే ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, కేజీబీవీ చిట్యాల తృతీయ స్థానం, కథలు చెప్పే పోటీల్లో జూకల్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం. కేజీబీవీ చిట్యాల ద్వితీయ స్థానం పొందాయి. త్రీడీ దృశ్య ప్రదర్శన విభాగంలో జూకల్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, కేజీబీవీ చిట్యాల ద్వితీయ స్థానం, చిట్యాల ఉన్నత పాఠశాల తృతీయ స్థానం పొందాయి. ఏకపాత్రాభినయం విభాగంలో కేజీబీవీ చిట్యాల ప్రథమ స్థానం, జూకల్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి క్లాసికల్ జానపద . నృత్య ప్రదర్శనలో జడల్ పేట ఉన్నత పాఠశాల జూకల్ ఉన్నత పాఠశాల సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచాయి. ద్వితీయ స్థానంలో నైన్ పాక తృతీయ స్థానంలో, సాంఘిక సంక్షేమ బాలికల వెలుగు ఉన్నత పాఠశాల నిలిచాయి. ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ విభాగంలోజూకల్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. కళా ఉత్సవ పోటీలకు. ముఖ్యఅతిథిగా మండల నోడల్ అధికారి కృష్ణ హాజరయ్యారు, చిట్యాల హాస్టల్ వార్డెన్ వేణు , ప్రిన్సిపాల్ భిక్షపతి, చిట్యాల ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్, ప్రధాన ఉపాధ్యాయులు రఘుపతి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నైన పాక జడలు పేట, చల్లగరిగె జూకల్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దశ దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన (ఆయిల్ల శ్రీజ) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం వారి దినకర్మ కార్యక్రమంలో నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించి వారిటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, వారితోపాటు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, నూకల రవి, యువజన కాంగ్రెస్ నాయకులు సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు..

స్వచ్ఛ-హీ సేవలో శ్రమదానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలంలోని శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో స్వచ్ఛ- హీ సేవలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శ్రమదానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కారోబర్లు అంగన్‌శాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రేబిస్ వ్యతిరేక దినోత్సవం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని పశు వైద్యశాల లో వైద్యుడు బుర్ర రాజబాబు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రేబిస్ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అవగాహన కల్పిస్తూ జంతువుల ద్వారా సోకే వ్యాధులలో కుక్క కాటు ద్వారా వచ్చే రేబిస్ వ్యాధి ప్రాణాంతకమైందన్నారు. ఈ మధ్యకాలంలో కుక్క కాటుకు చాలామంది గురవుతున్నారని అభద్రతాభావంతో కుక్కలు మనుషులపై దాడి చేస్తాయని, కుక్క కాటుకు గురైన వారు వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని అవసరమైతే డాక్టర్ సూచనల మేరకు రేబిస్ వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. ఎప్పుడు జంతువులు వీధి కుక్కలు ఇలాంటివి కరిచినప్పుడు వైద్యుల సలహాల మేరకు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముందు జాగ్రత్తగా కొన్ని కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా పనిచేస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సమానంగా అన్ని విధాల అభివృద్దే ప్రథమ లక్ష్యంగా పని చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని కాసింపల్లి, జంగేడు, సీఆర్‌నగర్, జవహర్ కాలనీ, కుందూరుపల్లి, పుల్లూరురామయ్యపల్లిలలో టీయూ ఎఫ్ఐడీసీ నిధులతో ఫేజ్-4లో పలు



అభివృద్ధి కార్యక్రమాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, పలువురు అధికారులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంఘటిత అసంఘటిత కార్మికులకు కనీస వేతన చట్టాలు అమలు చేయాలి



సీఐటీయూ జిల్లా నాయకులు కంపెట రాజయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సంఘటిత అసంఘటిత కార్మికులకు కనీస వేతన చట్టాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు కంపెట రాజయ్య అన్నారు. సెప్టెంబర్ నెలలో కాంట్రాక్టు ఔట్‌సోర్సిగ్, నాన్ పర్మినెంట్ ఉద్యోగ కార్మికుల సమస్యలపై క్యాంపెయిన్ చేయాలని రాష్ట్ర సీఐటీయూ పిలుపుమేరకు సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మికుల సమస్యల పరిష్కారానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి అందించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు కంపెటా రాజయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ నాన్ పర్మినెంట్ ఉద్యోగులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన వేతన చట్టాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ వర్కర్స్ పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరినీ పర్మినెంట్ చేయాలని, రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలని. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని. కార్మిక చట్టాలు అమలు చేసి పీఎఫ్ ఈఎస్ఐ బోనస్ గ్రాట్యూటీ చెల్లించాలని, గుర్తింపు కార్డులు పే స్లిప్పులు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని దినం అమలు చేసి అదనపు పనికి అదనపు వేతనం చట్ట ప్రకారం అదనంగా అందించాలని, మహిళా కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 30న లేబర్ కమిషనరేట్‌ను ముట్టడిని కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పర్మినెంట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని లేబర్ కమిషనరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య, చెన్నూరి రమేష్, ఆకుదారి రమేష్, రాజేందర్, రవికుమార్, బండారి, బాబు, కొండ లక్ష్మి, చంద్రశేఖర్, ఐరెడ్డి తిరుమల, రాధమ్మ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల టీచర్లకు 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలి

డీటీఎఫ్ సభ్యత్వ నమోదులో

జిల్లా అధ్యక్షుడు నెల్లూట్ల భాస్కర్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ఇస్తూ హెల్త్ కార్డులు మంజూరు చేసి ప్రమోషన్లను తక్షణమే కల్పించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజు, డీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ యాదగిరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. శనివారం డీటీఎఫ్ నెల్లికుదురు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రేషనలైజేషన్‌కు సంబంధించి జీవో 25ను సవరించి ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండేలా బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న పాఠశాలలను సంరక్షించాలని, పేద పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఎలను వెంటనే ప్రకటించి, పీఆర్సీ నివేదిక తెప్పించుకొని వెంటనే పీఆర్సీని అమలు చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ



పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాధ్యాయులను వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కింద అలాట్ చేయాలని మండల విద్యాశాఖ అధికారిని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా నాయకులు జుమీలాల్, సభ్యులు ఏవీ సంజీవరావు, ఎం.సుధాకర్, కె.కుమారస్వామి, కడియం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో యువతకు మానసికోల్లాసం..

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం

క్రీడలతో యువతకు మానసికొల్లాస్నిస్తాయని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. శనివారం కాటారం మండలంలోని దన్వాడ గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపాద స్మారక డీపీఎస్- 9 మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు వారి తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయన్నారు.

జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు, ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికి ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్స్ పాల్ విజయదేవి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ చాలా అవసరమని, సమయాన్ని వృధా చేయకూడదని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ విధంగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, ఎంపీడీవో శ్యామ్ సుందర్, తహసీల్దార్ రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్

ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, జిల్లా నాయకులు మంత్రి రాకేష్ , వాసాల శ్రావణ్ కుమార్, కొండ్ర సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

రేబీస్ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రిలో శనివారం డాక్టర్ రాజబాబు గౌడ్ ఆధ్వర్యంలో కుక్కలకు రేబీస్ వ్యాధి రాకుండా టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈప్రపంచ రాబిస్ వ్యాధి దినోత్సవ సందర్భంగా కుక్కలకు టీకాలు ఇవ్వడం జరిగిందని, ఆదేవిధంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందదన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల:

చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ 1 భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ సేవకు సమాజ సేవకు అంకితమై తల్లిదండ్రులకు సమాజానికి పాఠశాలకు పేరుతేవాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



సోమయ్య మృతి పార్టీకి తీరని లోటు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర:

ఉప్పరగూడెం బీఆర్ఎస్ అధ్యక్షుడు నీలం సోమయ్య అకాల మృతి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం సోమయ్య చిత్రపటానికి ఎర్రబెల్లి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించారు. వారి కష్టసుఖాల్లో అండగా ఉంటానని చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, వేముల రఘు, కాసాని హరీష్, మేకల శ్రీనివాస్, చింతల భాస్కర్, పసులేటి వెంకట్రామయ్య, ఎండీ షర్ఫోద్దీన్, శ్రీరాం, రాము తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యందు పీఆర్‌టీయూ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈసమావేశంలో నూతన మండల కమిటీ అధ్యక్షులు గా ఇరుప చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సువర్ణపాక కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులుగా జాడి ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షులు గుమ్మడి లలిత, కార్యదర్శిగా వాసం పాపయ్యలు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి జిల్లా కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

దళితునికి అండగా జయశంకర్ ఫౌండేషన్

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

హనుమకొండ జిల్లా కేంద్రానికి చెందిన కుంటల శ్రీనివాస్ నిరుపేద కుటుంబం కావడంతో అతని వృత్తిలో భాగంగా హనుమకొండ చౌరస్తాలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ ఎడమ కాలు విరిగిపోయింది. డాక్టర్లు ఇంటి దగ్గరనే ఉండి రెస్ట్ తీసుకోవాలని చెప్పిన కూడా అతని నిరుపేద పరిస్థితి వల్ల మళ్లీ చెప్పులు కుడుతున్నాడు. అయినా కూడా అతని ఇల్లు గడగడమే కష్టంగా మారింది. అటుగా శనివారం వెళుతున్న మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి కాలుకు ఉన్న చెప్పు తెగిపోవడంతో అక్కడ అందుబాటులో ఉన్న శ్రీనివాస్ షాప్ దగ్గరికి వెళ్లి తెగిన చెప్పు కుట్టిస్తుండగా చైర్మన్ మారుతి అతని పరిస్థితి అడుగగా శ్రీనివాస్ అతని నిరుపేద పరిస్థితి కంటతడి పెట్టుకుంటూ చెప్పడంతో చలించి పోయిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి అతనికి రూ.3వేలు ఆర్థికసాయం అందజేసి భరోసా కల్పించారు.



జమిలి ఎన్నికలతో సమాఖ్య స్ఫూర్తి ధ్వంసం

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బిజెపి నాయకత్వంలో గల ఎన్డీఏ ప్రభుత్వ కూటమి మంత్రివర్గం ఆమోదించిన జమిలి ఎన్నికల విధానం దేశ సమైక్య స్ఫూర్తిని ధ్వంసం చేస్తుందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కును కలరాయటానికి ఒక పథకం ప్రకారం కుట్ర చేయడమన్నారు. నూతన న్యాయ చట్టాలను చర్చలు లేకుండా అమలుకు పునుకోవటం, దేశ కార్మిక వర్గాన్ని లేబర్ కోడ్ పేరుతో కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం ప్రజలుఅర్థం చేసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లకంటి సూర్యం డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, పల్లెల పాపారావు,కేసముద్రం మండల సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య మండల నాయకులు పాల్గొన్నారు.

హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

మహాత్మ జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలకై పోరాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కుల జన గణనకై గ్రామాలలో ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తూ దేశంలో బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుల నిర్మూలన ఆచారాత్మక కార్యక్రమం సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దళితులపై, ఆదివాసీ, ముస్లిం మైనారిటీ ప్రజలపై తీవ్రమైన దాడులు చేస్తున్న వారిని శిక్షించకుండా ప్రజలను పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తూ పరిపాలనను కొనసాగిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, బట్ట మేకల రాజు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్‌కే.జిలాని, సకినాల ఐలయ్య, ప్రవీణ్, యాదయ్య, సురేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

కందునూరు కొమురయ్య వర్ధంతి



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో శనివారం వాలీబాల్ కోచ్ కందునూరు కొమురయ్య 12వ వర్ధంతిని ఇనుగుర్తి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆయన విగ్రహానికి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులు, కోచులు విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన క్రీడాకారులను తయారు చేశారన్నారు. రాష్ట్రంలో తొలి మహిళ వాలీబాల్ జట్టును తయారుచేసిన ఘనత అభినవ వాలీబాల్ ద్రోణాచార్యుడు కొమురయ్య సార్ అని పలువురు కొనియాడారు. అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లోని విద్యార్థులకు స్నాక్స్, పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కన్నా, వెంకటనారాయణ, కందునూరి వెంకన్న, కన్న సాంబయ్య, బొబ్బిలి వెంకటరెడ్డి, అంతర్జాతీయ బ్యాడ్మింటర్ అంపైర్ కొమ్ము రాజేందర్, రవీంద్ర చారి, వద్దిరాజు పెద్ద వెంకన్న, దేవేందర్, శీలం రాజిరెడ్డి, భిక్షపతి, శ్రీరాములు, బుర్ర జంపయ్య, పరుపాటి రాజేందర్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, తమ్మడపల్లి కుమార్, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, వెంకటరెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, వినయ్ బాబు, కిరణ్, కౌశిక్, నాగరాజు, పాషా, సందీప్, వినయ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే టీం, తొర్రూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య ఆప్తామెట్రిస్ట్ బాలాజీ పాఠశాలలోని 230 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో ఐదుగురు విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించారు. తదుపరి పరీక్షల కోసం వారిని మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లి తగిన చికిత్స చేయించడం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయులు జనార్ధనాచారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, సుధా, పద్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-పెద్దవంగర:.

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని తహశీల్దార్ వీరగంటి మహేందర్ అన్నారు. శనివారం అవుతాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. (గ్రామానికి రూ. 5లక్షల నిధులతో గ్రంథాలయం, రూ.4 లక్షల నిధులతో శాలివాహన సంఘం కమ్యూనిటీ హాల్ మంజురైందని తెలిపారు. స్థలసేకరణ చేపట్టి, త్వరలోనే నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, పల్లె దావఖాన వైద్యాధికారి సబితా రాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటలను సంరక్షించాలి

వ్యవసాయ అధికారి నిర్మల

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని ప్రతి రైతు పత్తి పంటలపై ప్రత్యేక శ్రద్ధ చూపి పంటలను సంరక్షించాలని జిల్లా వ్యవసాయ అధికారి నిర్మల అన్నారు. శనివారం మండలంలోని ఫతేపురం గ్రామం లో క్షేత్ర పర్యటనలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా వారు ఫతేపురం రెవెన్యూ శివారులో పంటల వివరాల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం పంట వివరాల నమోదు యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి భరచంద్ర, రైతులు పాల్గొన్నారు.

ఆశాస్త్రీయమైన రేషలైజేషన్ నిబంధనలు మార్చాలి

ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఆశాస్త్రీయమైన రేషనలైజేషన్ నిబంధనలు మార్చాలని ఎస్‌టీయూ టిఎస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర జాక్టో పిలుపు మేరకు తొర్రూరు మండలంలోని హరిపిరాల హైస్కూల్‌లో జీవో ఎంఎస్ నెంబర్ 25కి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు, అనురాధ, ఉపాధ్యాయులు రవి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, చంద్ర ప్రకాష్, మహేందర్ ఆంజనేయులు, పిడి రాజు, నిమ్మల రవి, జి.శ్రీనివాస్, దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.